జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




కృష్ణ గురువారం 26 మార్చి 2026 సంపుటి : 01 సంచిక : 62 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్నిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కూటమి ప్రభుత్వానికి ఓటమి తప్పదు

- అసెంబ్లీ, పార్లమెంటు సీట్ల పెంపు గుడ్‌న్యూస్
- రాష్ట్రంలో కావాలనే భూవివాదాన్ని సృష్టిస్తున్నారు
- గిట్టుబాటు ధరల్లేక రైతుల, వ్యవసాయం విలవిల
- అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గ వైయస్‌ఆర్‌సీపీ నాయకుల సమావేశంలో మాజీ సీఎం జగన్‌మోహన్



**తాడేపల్లి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ఓటమి తప్పదు అని మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గ వైయస్‌ఆర్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు ఏకంగా క్రెడిట్ దోపిడి చేస్తున్నారని, ఆ దిశలోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ తామే తెచ్చినట్లు బిల్డప్ ఇస్తూ - మిగతా3లో




## రాజధాని అమరావతికి చట్టబద్ధత


**కేంద్ర కేబినెట్ తీర్మానానికి రంగం సిద్ధం**
**ఈ నెల 28న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం**

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే విషయంలో కేంద్ర కేబినెట్ త్వరలో నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు తీర్మానానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా చట్టపరమైన ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రం జాగ్రత్తలు తీసుకుంటోంది. అందుకు గాను సీఆర్డీఏ--2014 తీర్మానాన్ని - మిగతా3లో

## విద్యుత్ కొనుగోలు వ్యయం తగ్గాల్సిందే

- యూనిట్ రూ.4కు రావాలి : సీఎం చంద్రబాబు
- గత ఏడాది సమర్థ నిర్వహణతో రూ.339 కోట్లు ఆదా
- రాబోయే రోజుల్లో విద్యుత్ రంగం గేమ్ ఛేంజర్ కానుంది
- విద్యుత్ రంగంపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**హైదరాబాద్**

విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించడంపై సమగ్రంగా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఈ దిశగా చేపడుతున్న చర్యలను మరింత ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. సచివాలయంలో విద్యుత్ రంగంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యుత్ కొనుగోలు యూనిట్ వ్యయాన్ని రూ.4కు తగ్గించేలా, అదే సమయంలో ప్రజలపై అదనపు ఛార్జీల భారం మోపకుండానే విద్యుత్ సంస్థలు తమ రుణాలను తిరిగి చెల్లించేలా ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సాంకేతికత, ఆవిష్కరణల వినియోగంతో పొదుపు చర్యలు చేపట్టాలి అన్నారు. సమర్థవంతమైన నిర్వహణ కారణంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో - మిగతా3లో



## బంకులు.. బారులు

**పెట్రోల్ కొరత భయంతో బంకుల వద్ద వాహనదారుల బారులు**

- కొన్నిచోట్ల యాజమాన్యాల 'నో స్టాక్' బోర్డులు
- పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో ప్రజల్లో ఆందోళన
- సోషల్ మీడియాలో వార్తలు, వదంతులతో కలవరం
- కిక్కిరిసిన బంకుల్లో పడిగాపులు
- అవసరం లేకున్నా ట్యాంకులు నింపుకుంటున్న వైనం
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ జామ్‌లు
- 'నో క్రెడిట్', 'అడ్వాన్స్ పేమెంట్' పద్ధతితో కొన్ని బంకులు మూత

**హైదరాబాద్**

ఇంధనం సెగ రాష్ట్రంలోని వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఆయిల్ కొరత వార్తలు వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అయితే దేశంలో ఎక్కడా చమురు కొరత లేదని కేంద్రం స్పష్టం చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే విషయం పదేపదే చెబుతోంది. ఆయిల్ కంపెనీలు సైతం సరిపడా డీజిల్, పెట్రోల్ నిల్వలున్నాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటనలిస్తున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. హైదరాబాద్ మహానగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గత రెండు మూడురోజులుగా పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు బారులుతీరి కన్పిస్తున్నారు. గంటలకొద్దీ పడిగాపులు పడుతున్నారు. కార్లు, ద్విచక్ర వాహనాలు కిక్కిరిసి ఉంటున్నాయి. కొన్ని బంకులు నిరాటంకంగా పని చేస్తుంటే.. కొన్నిచోట్ల మాత్రం బంకుల వద్ద నో స్టాక్ - మిగతా3లో

**ప్రభుత్వం ఏం చెబుతోంది..**

- చమురు కొరత లేదు, పుష్కలంగా నిల్వలు, నిరాటంకంగా సరఫరా: ప్రభుత్వం
- 2 కోట్ల లీటర్ల పెట్రోల్ అందుబాటులో ఉంది: పౌరసరఫరాల శాఖ
- హైదరాబాద్‌లో సరిపడా నిల్వలు
- కంపెనీలు, డీలర్లదీ అదే మాట
- అయినా పట్టించుకోని ప్రజలు.. నో స్టాక్ బోర్డులతో బెంబేలు



## పాకిస్థాన్‌లాగా భారత్ బ్రోకర్ కంట్రీ కాదు

- జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు
- అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ చర్చలకు మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధమన్న పాకిస్థాన్
- పాక్ దళారీ దేశమని జైశంకర్ విమర్శ


2



## మోడిఫైడ్ ఉడాన్

- దేశంలో 100 కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మాణం
- కేంద్ర కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు
- టైర్ -2, టైర్ - 3 నగరాల కోసం మోడిఫైడ్ ఉడాన్
- 100 కొత్త ఎయిర్‌పోర్టులు, 200 ఆధునిక హెలిప్యాడ్‌ల నిర్మాణం
- టూరిజం, వాణిజ్యాన్ని పెంచడమే లక్ష్యం


## ఎవరో ఎందుకు? నువ్వే పోటీ చెయ్!



- సిద్దిపేటలో రేవంత్‌రెడ్డి నాపై పోటీచేయాలని ఆహ్వానిస్తున్నా
- తలకిందులుగా తపస్సు చేసినా రేవంత్ మళ్లీ సీఎం కాలేడు
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలిచేది బీఆర్ఎస్సే, సీఎం కేసీఆరే
- నియోజకవర్గాల పునర్విభజన,మహిళా రిజర్వేషన్లతో మాకు లాభమే
- బీఆర్ఎస్‌లో జీవన్‌రెడ్డి చేరికపై వేచిచూడండి..

**హైదరాబాద్**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో పోటీ చేసి గెలిచే వారికి మంత్రి పదవి ఇస్తానంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై శాసన సభలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు స్పందించారు. 'ఎవరో ఎందుకు.. నువ్వే పోటీచెయ్.. సిద్దిపేటలో నా మీద పోటీ చేయాల్సిందిగా రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తున్నా'అని వ్యాఖ్యానించారు. రేవంత్ తలకిందులుగా తపస్సు చేసినా తిరిగి సీఎం కాలేడన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, కేసీఆర్ సీఎం అవుతారని జోస్యం చెప్పారు. రేవంత్ పనితనం చూసి - మిగతా3లో



## పేదోడి ఇంటి కల నిజం చేసింది వైఎస్సార్

- ఆయన హయాంలోనే 21 లక్షల ఇళ్లు : మంత్రి పొంగులేటి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంప్రతిష్టాత్మకం... ఏప్రిల్ మొదటి వారంలో 1.12 లక్షల ఇళ్లిస్తాం
- రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక... స్థానికసర్పంచ్‌లకూ పూర్తి అధికారం
- ఇళ్లలో ఉండకుంటే ఇతరులకు కేటాయింపు... ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్

3లో



## ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపుపై మమత ఫైర్

- ఎన్నికల పారదర్శకతపై ప్రశ్నలు!
- బీజేపీ, ఈసీ కుమ్మక్కు అయ్యాయి
- ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించడంపై మమతా బెనర్జీ ఫైర్?

# బంకులు.. బారులు

-మొదటిపేజీ తరువాయి

బోర్డులు కన్పిస్తున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం, చమురు, సహజ వాయువుల కొరత వార్తల నేపథ్యంలో ఈ నో స్టాక్ బోర్డులు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. వాహనదారులు అవసరం ఉన్నా, లేకపోయినా డీజిల్, పెట్రోల్ ట్యాంక్ నిండా నింపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సాధారణంగా ఏరోజు కారోజు ఇంధనం నింపుకునే క్యాబ్ డ్రైవర్లు, ఇతర గిగ్ వర్కర్లు, సామాన్య ప్రజలు కూడా ఎంతో కొంత అదనంగా ట్యాంకు నింపుకోవాలని చూస్తుండటంతో తెరిచి ఉన్న బంకుల వద్ద క్యూలు పెరిగిపోతున్నాయి. కొందరు సీసాలు, పెద్దపెద్ద క్యాన్లు, డ్రమ్ముల్లో సైతం ఇంధనం నిల్వ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని బంకులు మూతపడి కన్పిస్తుండటంతో వాహనదారుల్లో ఆందోళన రెట్టింపవుతోంది. బంకులు మూత పడి ఉండటానికి 'నో క్రెడిట్' సమస్య ప్రధాన కారణమని తెలుస్తుండగా..ప్రభుత్వాలు, ఆయిల్ కంపెనీల ప్రకటనలను పట్టించుకోకుండా ప్రజలు ఎక్కడ పెట్రోల్, డీజిల్ దొరుకుతోందో తెలుసుకొని మరీ కొనుగోళ్లు చేస్తుండటంతో తెరిచి ఉన్న బంకులు కిక్కిరిసిపోయి కన్పిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### సోమవారం నుంచే..

పశ్చిమాసియాలో యుద్ధం ఎప్పుడో మొదలైనా..సోమవారం సాయంత్రం నుంచే బంకుల వద్ద డీజిల్, పెట్రోల్ కోసం వాహనదారులు క్యూలు కట్టడం ప్రారంభించారు. ఆ ఫొటోలు టీవీలు, సోషల్ మీడియాలో ప్రసారం కావడంతో చమురు కొరతపై భయాందోళనలు మొదలయ్యాయి. బంకులన్నీ వాహనదారులతో నిండిపోవడం మొదలయ్యింది. మంగళ, బుధవారాల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది.

### భారీగా పెరిగిన డిమాండ్

ఇంధన కంపెనీల లెక్కల ప్రకారం రాష్ట్రంలోని సుమారు 3,600 పెట్రోల్ బంకులకు సాధారణంగా రోజుకు సగటున 13,752 కిలోలీటర్ల ఇంధనం అవసరం ఉంటుంది. తదనుగుణంగా ఆయిల్ కంపెనీలు సగటున 14,729 కిలోలీటర్లు సరఫరా చేసేవి. కానీ ప్రస్తుతం డిమాండ్ ఒక్కసారిగా 17,246 కిలోలీటర్లకు చేరింది. దీనికి అనుగుణంగా ఆయిల్ కంపెనీలు కూడా సరఫరాను 17,898 కిలోలీటర్లకు పెంచినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కానీ ఇప్పటికీ కొన్ని బంకులు నోస్టాక్ బోర్డులతో మూతపడి కన్పిస్తున్నాయి. మరికొన్ని బంకులు వాహనాలతో కిక్కిరిసి ఉంటున్నాయి. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో రెండు రోజుల్లో రెట్టింపు స్థాయిలో పెట్రోల్ విక్రయాలు పెరిగినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నెల 22న 3,024 కిలోలీటర్ల ఇంధనం విక్రయాలు జరగ్గా, 23న ఇది రెట్టింపై 6,400 కిలోలీటర్లకు చేరుకుంది.

### వచ్చిన స్టాక్ వచ్చినట్టు ఖాళీ

హైదరాబాద్, రంగారెడ్డితో పాటు మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల్లో కూడా ఇంధనానికి అగచాట్లు ఎదురవుతున్నాయి. పరిశ్రమలు, రవాణా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో డీజిల్ వినియోగం గణనీయంగా పెరిగింది. వినియోగం పెరగడంతో ఉదయం వచ్చిన స్టాక్ అదే రోజు ఖాళీ అవుతోంది. దీంతో పలు పెట్రోల్ బంకులు మధ్యాహ్నం?ననికే 'నో స్టాక్' బోర్డులు పెట్టేస్తున్నాయి.

### హైదరాబాద్‌లో ట్రాఫిక్ జామ్‌లు

హైదరాబాద్ నగరంలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఉదయం నుంచే వాహనదారులు బంకుల వద్దకు చేరుకోవడంతో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగాల్సి వస్తోంది. ఐటీ కారిడార్‌లోని మాదాపూర్, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డి?రస్టిక్ట్ ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులన్నీ బుధవారం ఉదయం నుంచే వాహనదారులతో నిండిపోగా, ట్రాఫిక్ పోలీసులు రంగ ప్రవేశం చేశారు. గచ్చిబౌలిలోని ప్యారడైజ్ వద్ద ఉన్న పెట్రోల్ బంక్‌ను పోలీసులే మూసివేయించినట్లు ఖాన్ అనే వైద్యుడు 'సాక్షి'కి తెలిపారు. కొన్ని బంకుల వద్ద గంటల తరబడి వేచి చూసిన తర్వాత స్టాక్ అయిపోయిందని చెబుతున్న పరిస్థితి ఉంది. దీంతో సాధారణ ప్రజలతో పాటు హైదరాబాద్ నగరంలో వేల సంఖ్యలో ఉన్న ఆన్‌లైన్‌లో ఆహారం, నిత్యావసరాలు, ఇతర వస్తువులు చేరవేసే కార్మికులు, ఉబర్, రాపిడోల వంటి ద్వారా సేవలందించే క్యాబ్ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు జిల్లాల్లో సైతం వాహనదారుల్లో ఆందోళన కొనసాగుతోంది.

### క్యాన్లలో పెట్రోల్‌తో ప్రమాదం

డీజిల్, పెట్రోల్ కొరత లేదంటున్న ప్రభుత్వాలు, ఆయిల్ కంపెనీలు..ఈ విషయంతో పాటు వాస్తవ పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వారు ఇబ్బందులు పడకుండా చూడాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. క్యాన్లలో పెట్రోల్ పోయవద్దని బంకుల యజమానులకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా కేవలం అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని, క్యాన్లలో నిల్వ ఉంచుకోవడం ప్రమాదకరం, చట్ట విరుద్ధం అని పేర్కొంటున్నారు.

### నో క్రెడిట్..అడ్వాన్స్ పేమెంట్‌తో అసలు సమస్య!

రాష్ట్రంలో ఇంధనం కొరత లేదని ఆయిల్ కంపెనీలు చెబుతున్నాయి. ఇక డీలర్లు కూడా సంక్షోభానికి కారణం కొరత కాదని, ఆయిల్ కంపెనీలు తీసుకొచ్చిన కొత్త నిబంధనలేనని పేర్కొంటుండటం గమనార్హం. వారి కథనం ప్రకారం.. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో.. గతంలో ఉన్న 'క్రెడిట్' సౌకర్యాన్ని రద్దు చేసి, 'అడ్వారీన్స్ పేమెంట్' పద్ధతిని అమలు చేస్తుండటంతో బంకుల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు లక్షల్లో పేరుకు పోయిన పాత బకాయిలు కూడా సమస్య తీవ్రతకు కారణమవుతున్నట్లు తెలిసింది. పాత బకాయిలు చెల్లిస్తేనే కొత్త స్టాక్ ఇస్తామన్న కంపెనీల నిబంధనతో పలు బంకులు ఆర్డర్లు ఇవ్వలేకపోతున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే బంకులు మూత పడుతున్నాయి. నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఇది చూసి తెరిచి ఉన్న బంకులకు వాహనదారులు రెండు, మూడు రెట్ల ఎక్కువ సంఖ్యలో పోటెత్తుతుండటంతో..క్రెడిట్, ఇతర సమస్యల్లేని ఆ బంకుల్లో స్టాక్ గంటల్లోనే ఖాళీ అవుతోంది.

### పెట్రోల్, డీజిల్ కొరత లేదు: పౌరసరఫరాల శాఖ కమిషనర్

'రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేదు. రాష్ట్రంలో ఇప్పటికీ సుమారు 20 వేల కిలోలీటర్ల పెట్రోల్ అందుబాటులో ఉంది. సరఫరా వ్యవస్థలో కూడా ఎలాంటి అంతరాయం లేదు. మంగళవారం ఒక్కరోజే 1,500 పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లను పంపించాం. వాహనదారులు అనవసరంగా ఎక్కువ పెట్రోల్ నిల్వ చేసుకోవద్దు..' అని పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని, అవసరం లేకుండా ఆయిల్ కొనుగోలు చేయవద్దని (ప్యానిక్ కొనుగోళ్లు) మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఇంధన నిల్వలపై సమీక్ష జరిపారు.

### తప్పుడు ప్రచారం నమ్మొద్దు: హైదరాబాద్ సీపీ

'హైదరాబాద్‌లో ఇంధనం కొరత లేదు. తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు. నగరంలో దాదాపు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. నగర వ్యాప్తంగా చమురు సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. అవసరానికి మించి కొనుగోలు చేయొద్దు. కేవలం వదంతుల వల్లే రద్దీ ఏర్పడుతోంది..' అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని హైదరాబాద్ కలెక్టర్ హరిచందన హెచ్చరించారు. నగరంలో తాజా పరిస్థితిపై బుధవారం టీజీసీసీసీలో వారు సమీక్ష జరిపారు.

### అవసరానికి మించి కొనుగోళ్లతో స్టాక్ ఖాళీ: డీలర్ల సంఘం

'ఇంధన కొరత అంటూ తప్పుడు వార్తలు ప్రచారం చేస్తుండటంతో వాహనదారులు పెట్రోల్ బంకుల వద్ద క్యూలు కడుతున్నారు. మళ్లీ ఆయిల్ దొరుకుతుందో లేదో అని అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీంతో స్టాక్ త్వరగా అయిపోతోంది. ప్రజలు వదంతులు నమ్మొద్దు. ప్యానిక్ కొనుగోళ్లు నిలిపివేయాలి. కంటైనర్లు, సీసాల్లో కూడా తీసుకోకూడదు..' అని తెలంగాణ పెట్రోలియం డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎం.అమరేందర్‌రెడ్డి సూచించారు. 'పాత బకాయిలు చెల్లిస్తేనే ఆయిల్ కంపెనీలు ఇంధనం సరఫరా చేస్తున్నాయి. క్రెడిట్ (ఉద్దెర)లో పెట్రోల్, డీజిల్ ఇవ్వడం లేదు. ఇది కొన్ని బంకులు మూతపడటానికి, తెరిచి ఉన్నచోట క్యూలు పెరగడానికి కారణమవుతోంది..' అని విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు ఆయన జవాబిచ్చారు.

# విద్యుత్ కొనుగోలు వ్యయం తగ్గాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే సుమారు రూ.339 కోట్ల మేర ఆదా చేశామని, ఈ తరహా పొదుపు చర్యలను మరింతగా చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇప్పుడు ఈ రంగంలో అనేక మార్పులు వస్తున్నాయని, ప్రపంచం గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు వేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. రాబోయే రోజుల్లో విద్యుత్ రంగం గేమ్ ఛేంజర్ కానుందన్నారు. ప్రపంచ దేశాలు తక్కువ ఖర్చుతో పర్యావరణహిత ఉత్పత్తికి ఎంతగానో మొగ్గు చూపుతున్నాయని అధికారులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడం వల్లే గూగుల్ వంటి కంపెనీలు ఇక్కడ తమ ఉనికిని చాటుకోగలిగాయని ఆయన పేర్కొన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద రూఫ్?టాఫ్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాలని సీఎం అన్నారు."పీఎం కుసుమ్?" పై రైతులకు అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు.

ప్రజలపై భారం వేయకుండా అప్పులు తీర్చేలా: సౌర విద్యుత్ ఉత్పత్తి విషయంలో మన దేశంలోనే మొట్టమొదటి స్థానంలో ఉండేలా చర్యలు ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వీటితో పంప్ స్టోరేజీ (హైబ్రిడ్) ప్రాజెక్టులు, పవన



విద్యుత్ (విండ్ ఎనర్జీ), బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం వంటి ప్రాజెక్టులను ఇంటిగ్రేట్ చేసుకోవాలనన్నారు. విద్యుత్ రంగంలోని టెక్నాలజీలను, ఇన్నోవేషన్లను ప్రోత్సహించేందుకు ఎనర్జీ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు. విద్యుత్ సంస్థలపై రుణ భారం అత్యధికంగా పెరిగిందని ముఖ్యమంత్రి పేర్కొంటూ, ప్రజలపై ఎటువంటి ఆర్థిక భారం మోపకుండానే సంస్థలే ఈ రుణాలను తీర్చేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ట్రూ అప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా చూసేందుకు ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### ఎనర్జీ యూనివర్సిటీని ఏర్పాటు:

సాంకేతికత అందిపుచ్చుకునేందుకు ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ రంగంలో సాంకేతిక పురోగతిని, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఎనర్జీ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. మంచి ఆలోచనలతో ముందుకు వచ్చే స్టార్టప్ సంస్థలకు అవసరమైన 'మార్జిన్ మనీ' మద్దతును అందించేందుకు విద్యుత్ సంస్థలు తగిన చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉద్దేశంతో ఒక "ఇంక్యుబేషన్ ఫండ్"ని ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. 2028-29 నాటికి విద్యుత్ కొనుగోలు యూనిట్ ధరను రూ.4.10కి తగ్గించే దిశగా చర్యలు ప్రారంభించినట్లు అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయనంద్, డిస్కం(విద్యుత్ పంపిణీ సంస్థ)ల సీఎండీలు, విద్యుత్ శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతికి చట్టబద్ధత




-మొదటిపేజీ తరువాయి

సవరించాలని ఏపీకి సూచించింది. ఈ సూచన మేరకు ఈ నెల 28న శాసనసభలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ తీర్మానం చేయనున్నారు. ఈ తీర్మానాన్ని ఏపీ ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. 2024 జూన్ 2 నుంచి అమరావతిని రాజధానిగా ప్రకటించాలని గతంలో ఏపీ కోరిన విషయం తెలిసిందే. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే అమరావతిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు - వదంతులు నమ్మొద్దు

పట్టణాల్లో ఎల్పీజీ సిలిండర్ల నుంచి పైప్డ్ నేచురల్ గ్యాస్ సిలిండర్ల వైపు వినియోగదారులను మళ్లించేలా కొత్త పాలసీని తీసుకొస్తున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ విషయమై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. వన్? టైమ్ పాస్‌వర్డ్ ద్వారానే గ్యాస్ సరఫరా జరగాలని, సిలిండర్లు బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. రాష్ట్రంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదన్న మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రజలు వదంతులు నమ్మి ముందుజాగ్రత్తగా గ్యాస్ బుక్ చేస్తున్నారని తెలిపారు. 2.4 లక్షల గ్యాస్ బుకింగ్స్‌కు 5 లక్షల బుకింగ్స్ అవుతున్నాయని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. వాణిజ్య అవసరాలకు ఇచ్చే గ్యాస్ సరఫరాను కేంద్రం 10 నుంచి 20 శాతం పెంచిందని మంత్రి వెల్లడించారు. వాణిజ్య సిలిండర్లు వాడేవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రెస్టారెంట్లు, విద్యాసంస్థలకు సరఫరా పెంచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణాల్లోని ప్రజలు పైప్డ్ గ్యాస్ కోసం నమోదు చేసుకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 2.34 లక్షల మంది పైప్డ్ గ్యాస్ వినియోగించుకుంటున్నారన్న మంత్రి, పట్టణ ప్రాంతాలకు దీని కనెక్టివిటీ అందుబాటులో ఉందని పునరుద్ఘాటించారు. పట్టణాల్లో పైప్డ్ గ్యాస్ ఇంటింటికీ తరలింపునకు మరిన్ని పైపులు వేయాల్సి ఉందన్నారు. సోలార్, ఇండక్షన్ కుకింగ్ స్టౌవ్‌లను వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్ , డీజిల్ కొరత లేదని మంత్రి స్పష్టం చేశారు 'సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ నివారణకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఇప్పటికే సిలిండర్ల అక్రమాలపై 800 కేసులు నమోదయ్యాయి. 3,540 సిలిండర్లు సీజ్ చేశాం. అధిక ధరలకు విక్రయం, బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు. కచ్చితంగా వన్‌టైమ్ పాస్‌వర్డ్ ద్వారానే గ్యాస్ సరఫరా జరపాలి. ఎవరైనా అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిస్తే రాష్ట్ర స్థాయి టోల్‌ఫ్రీ నెం.1967 లేదా జిల్లా స్థాయిలో ఫిర్యాదు చేయవచ్చు.' డీలిమిటేషన్‌పై సమగ్ర అధ్యయనం: జనాభా ప్రాతిపదికనే డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతుందన్న మంత్రి దీనిపై త్వరలో పార్టీలో సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కమిటీ ముందు ఉంచాల్సిన అంశాలను తమ పార్టీ తరపున చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. నష్టం ఉందా లేదా అనే అంశంపై అధ్యయనం చేశాకే అభిప్రాయాలు తెలుపుతామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు.

## ఎవరో ఎందుకు? నువ్వే పోటీ చెయ్!

-మొదటిపేజీ తరువాయి

ఓటు వేసేందుకు రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం సిద్ధంగా లేదని దుయ్యబట్టారు. శాసనసభ లాబీలోని ప్రతిపక్ష నేత కార్యాలయంలో హరీశ్‌రావు బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మాజీ మంత్రి జీవన్‌రెడ్డి రాజీనామా, బీఆర్‌ఎస్‌లో చేరికకు సంబంధించి స్పందిస్తూ 'వేచి చూడండి.. కొన్ని చెప్తే బాగుండవు.. చూస్తేనే బాగుంటాయి'అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. 'అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లను స్వాగతిస్తాం. మహిళా రిజర్వేషన్లపై గతంలోనే బీఆర్‌ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. దక్షిణాది రాష్ట్రాలపై ఉత్తరాదికి ఎప్పుడూ చిన్నచూపే ఉంటుంది. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించి, ప్రగతి దిశగా పనిచేస్తూ నష్టపోతున్నాయి'అని హరీశ్‌రావు చెప్పారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేటు మెంబర్ బిల్లుపై స్పీకర్‌ను మరోమారు కలుస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చించేందుకు తాము 15 అంశాలు ప్రతిపాదించినా ఒక్కటీ పరిగణనలోకి తీసుకోలేదని మండిపడ్డారు. 'కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 16 నోటిఫికేషన్ల ద్వారా 50,785 ఉద్యోగాలు నోటిఫై చేసి 16,978 మాత్రమే భర్తీ చేసినట్లు ఒప్పుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 36 సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి తొమ్మిదింటికి మాత్రమే అధ్యక్షులను నియమించింది. 17 బోర్డులకు కనీసం కార్యాలయాలు కూడా లేవు'అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు మరో వారం రోజులు పొడిగించాలని డిమాండ్ చేశారు.

## పేదోడి ఇంటి కల నిజం చేసింది వైఎస్సార్

హైదరాబాద్: పేదవాడి ఆత్మగౌరవానికి చిహ్నంగా భావించే సొంతింటి కలను పెద్ద ఎత్తున నిజం చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాసనసభలో స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన హయాంలోనే అత్యధికంగా 21 లక్షల ఇళ్లు పేదలకు కట్టించారని తెలిపారు. తిరిగి తమ ప్రభుత్వమే ఈ స్థాయిలో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తోందని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పాయల్ శంకర్ తదితరులు లేవనెత్తిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అంశం సుదీర్ఘ చర్చకు దారితీసింది. అధికార, విపక్ష సభ్యులు ఈ అంశంపై పలు ప్రశ్నలు వేశారు. వీటన్నింటికీ మంత్రి పొంగులేటి బదులిచ్చారు. పేదలకు ఇళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని తాము ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని చెప్పారు. 99 రోజుల ప్రణాళికలో దీనికే ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఏప్రిల్ మొదటి వారానికి 1.12 లక్షల ఇళ్లు అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామన్నారు. వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణం, పంపిణీ పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2,31,206 ఇళ్లు మంజూరు చేశారని, వీటిల్లో 1,62,936 ఇళ్లు కొన్ని మౌలిక వసతులు మినహా పూర్తయినట్టు తెలిపారు. నాణ్యత విషయంలో వచ్చిన ఆరోపణలపై థర్డ్ పార్టీ విచారణ జరుగుతోందని, నివేదిక వచ్చిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తున్నామని, దీనిద్వారా వచ్చే సందేహాలను వెంటనే నివృత్తి చేస్తామన్నారు.

### లబ్ధిదారులు నివాసం ఉండడం లేదు

ఇళ్లు కేటాయించినా, చాలాచోట్ల లబ్ధిదారులు నివాసం ఉండడం లేదని మంత్రి తెలిపారు. అధికారులతో దీనిపై ఇటీవల సమీక్షించినట్లు చెప్పారు. దీనిపై 6,500 మందికి నోటీసులిస్తే, 4,500 మంది మాత్రమే స్పందించారని వెల్లడించారు. మరో రెండు నెలల్లో లబ్ధిదారులు ఇళ్లలోకి వెళ్లకపోతే, ఆ ఇళ్లను అర్హులైన ఇతరులకు కేటాయిస్తామన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే కేటాయించిన 12 వేల ఇళ్లలోకి లబ్ధిదారులు వెళ్లలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన ఇళ్లను కూడా లబ్ధిదారులకు కేటాయిస్తామని, పాత కాంట్రాక్టర్లు పనులు చేయకపోతే ఇతరులకు అప్పగిస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ కమిటీలు వేసినా, ఆ గ్రామ సర్పంచ్, పట్టణాల్లో వార్డు కౌన్సిలర్లకు అధికారాలుంటాయని చెప్పారు. వారి సిఫారసులను కలెక్టర్ పరిశీలిస్తారని, అంతిమంగా ఇన్‌చార్జి మంత్రి లబ్ధిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు. బహుళ అంతస్తుల భవనాలు ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల ప్రాంతంలో షాపులను అమ్మడం కాకుండా, లీజుకు ఇవ్వాలన్న సభ్యుల ప్రతిపాదనను మంత్రి తోసిపుచ్చారు. లీజుకు తీసుకున్న వ్యక్తి అద్దె కట్టడని, ఖాళీ చేయడని, కొత్త సమస్యలు వస్తాయన్నారు. ఓపెన్ ఆక్షన్ ద్వారా అమ్మేసి, ఆ డబ్బును ఆ కాలనీ అసోసియేషన్, మున్సిపాలిటీ, లేదా గ్రామ పంచాయితీ జాయింట్ అకౌంట్‌లో ఉంచుతామన్నారు. వడ్డీతో అపార్ట్‌మెంట్ నిర్వహణ సాధ్యమవుతుందని చెప్పారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పేదలకు ఇచ్చిన ఇళ్లపై ప్రజల నుంచి పూర్తి సంతృప్తి వచ్చిందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఇళ్ల కేటాయింపు, నిర్మాణాలపై శాసనసభ్యులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. మంత్రి పొంగులేటి బదులిస్తున్న సమయంలోనూ 'రివ్యూ కమిటీ పెడుతున్నారా? లేదా?'అంటూ ఆయన ప్రశ్నించారు. త్వరలోనే సమీక్ష చేపడతామని మంత్రి బదులిచ్చారు.

## కూటమి ప్రభుత్వానికి ఓటమి తప్పదు

-మొదటిపేజీ తరువాయి

ఆర్భాటంగా ప్రచారం చేసుకున్నారు. నిజానికి 2022లో తన దావోస్ పర్యటనలో ఆదిత్య మిట్టల్‌ను కలిశానని, రాష్ట్రంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై అప్పుడే దాదాపు అవగాహన కుదిరిందని, తగిన భూమి ఇచ్చేందుకు కూడా అంగీకరించామని, అంతే కాకుండా అప్పుడే ఆ కంపెనీ కర్నూలు జిల్లాలో నిర్మాణంలో ఉన్న గ్రీన్‌కో ప్రాజెక్టులోనూ రూ.4800 కోట్ల పెట్టుబడికి అవగాహన కదుర్చుకుందని ఆయన వెల్లడించారు. ఆర్సెనాల్ మిట్టల్ స్టీల్ కంపెనీ గురించి అంతగా ప్రచారం చేసుకుంటున్న సీఎం చంద్రబాబు, అదే నక్కపల్లిలోని బల్క్ డ్రగ్ పార్క్ ప్రాజెక్ట్ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. అసలు ఆ ప్రాజెక్టు ఏమైందని నిలదీశారు. దురుద్దేశంతో అక్కడ భూవివాదాన్ని సృష్టించిన చంద్రబాబు, దాన్ని ముందుకు సాగనివ్వడం లేదని చెప్పారు. జగన్ 2 లో పార్టీ కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామన్న శ్రీ వైయస్ జగన్, నియోజకవర్గా ల పెంపు ఒక గుడ్‌న్యూస్ అని చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంటు సీట్ల పెంపు హర్షణీయం అన్న ఆయన, దాని వల్ల ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సీట్లు కూడా గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ఇంకా దాని వల్ల కార్యకర్తలు కూడా నాయకులుగా ఎదిగే అవకాశం వస్తుందని, ఉత్సాహం. పటిమ ఉన్న వారికి ప్రోత్సాహం ఇస్తామని చెప్పారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఏం చెప్పారు? ఆ తర్వాత ఏం చేస్తున్నాడు.. అందరికీ తెలుసు. నాడు ఆయన ఏమన్నాడు. జగన్ ఇస్తున్నవన్నీ అలాగే అమలు చేయడమే కాకుండా, సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ కూడా ఇస్తానన్నాడు. కానీ, ఆ తర్వాత ఏం చేశారు? ఎన్నికలై పోగానే చంద్రబాబు మ్యానిఫెస్టోను చెత్తబుట్టలో వేశారు. ఇప్పుడు మూడు బడ్జెట్లు అయిపోయాయి. ఇంకా మిగిలినవి కేవలం రెండు మాత్రమే. కానీ ఏ పథకం అమలు లేదు. జగన్ ఇచ్చినవన్నీ పోయాయి. అన్నీ ఎగ్గొట్టాడు. చివరకు సూపర్‌సిక్స్, సూపర్‌సెవెన్ కూడా మోసాలయ్యాయి. బిర్యానీ కథ దేవుడెరుగు. ఉన్న పలావు పోయింది. దీన్ని ప్రజలు ఇంటింటా చర్చించుకుంటున్నారు. మన హయాంలో ఆ 5 ఏళ్లలో దాదాపు రూ.3.31 లక్షల కోట్ల అప్పు చేస్తే, అందులో రూ.2.73 లక్షల కోట్లు, డీబీటీ ద్వారా అక్కచెల్లెమ్మల ఖాతాలకు నేరుగా బదిలీ చేశాం. ఆధార్ నెంబర్లు, బ్యాంక్ ఖాతాలతో సహా ఎవరికి, ఎంతిచ్చామో చెప్పగలం. కానీ రెండేళ్లు కూడా కాకముందే చంద్రబాబు చేసిన మొత్తం అప్పులు రూ.3.37 లక్షల కోట్లు దాటాయి. కానీ, జగన్ ఇచ్చిన పథకాలు లేవు. ఇంకా సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ కూడా లేవు. అమరావతిలో చదరపు అడుగు నిర్మాణానికి రూ.11 వేలు ఖర్చు చేస్తున్నారు. బెంగళూరు, హైదరాబాద్ వంటి మహానగరాల్లో చదరపు అడుగు నిర్మాణానికి రూ.4 వేలతో ఫైవ్‌స్టార్ లెవెల్‌లో కట్టొచ్చు. కానీ ఇక్కడ ఏకంగా అదే చదరపు అడుగు నిర్మాణానికి రూ.11 వేలు ఖర్చు చేస్తున్నారు. ఇంకా భూములు శనక్కాయలు, బెల్లానికి ఇస్తున్నారు. చంద్రబాబు బంధువు, బాలకృష్ణ అల్లుడికి రూ.5 వేల కోట్ల విలువైన భూములు దోచి పెడుతున్నారు. ఈ రకంగా రాష్ట్ర ఆదాయాలు రాష్ట్రానికి రావడం లేదు. చంద్రబాబు పాలనంతా వైఫల్యం. కానీ, మాటలు కోటలు దాటుతాయి. కానీ చేతలుండవు. ఆయన చేస్తున్న దాన్ని క్రెడిట్ చోరీ కాకుండా క్రెడిట్ దోపిడి అనాలేమో. చంద్రబాబు ఇటీవలి క్రెడిట్ దోపిడి గురించి చెప్పాల్సి వస్తే.. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను తాను తెచ్చినట్లు బిల్డప్ ఇస్తూ.. ఆర్భాటంగా జోరుగా ప్రచారం చేసుకుంటున్నాడు.

# కడప నగరంలో పరిశుభ్రతపై కమిషనర్ ప్రత్యేక దృష్టి

'కమిషనర్ రాకేష్ చంద్ర






**కడప ప్రజాజ్యోతి మార్చి 25 :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర నిన్న మార్నింగ్ విజిట్‌లో భాగంగా నగర శివారులోని ప్రధాన రహదారుల వెంట పర్యటించారు. ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా నగరంలో పరిశుభ్రతను మెరుగుపరచేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలతో కలిసి రహదారుల ఇరువైపుల శుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో కలిసి కొద్ది సేపు స్వయంగా పనిచేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా కమిషనర్ బృందాలకు అవసరమైన దిశానిర్దేశం చేస్తూ, ప్రధాన రహదారుల వెంట పరిశుభ్రమైన వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించి నగర శుభ్రతను కాపాడాలని సూచించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నగరానికి వచ్చే భక్తులకు స్వచ్ఛమైన వాతావరణం కల్పించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు.అదేవిధంగా, క్లాప్ వాహనాలు (చెత్త సేకరణ వాహనాలు) తనిఖీ నిర్వహించి చెత్త సేకరణ, తరలింపు విధానాన్ని రహదారి మార్గమధ్యలో పరిశీలించారు. చెత్తను సమయానికి సేకరించి, సరైన విధానంలో తరలించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.నగర పరిశుభ్రతపై ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని, అన్ని బృందాలు సమన్వయంతో పనిచేసి శుభ్రమైన కడప నగర నిర్మాణానికి కృషి చేయాలని కమిషనర్ తెలిపారు.

## చురుగ్గా సాగుతున్న జలజీవన్ మిషన్ పనులు





**మెలియాపుట్టి (ప్రతినిది )ప్రజా జ్యోతి మార్చి 25 :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ లో భాగం గా మండల కేంద్రంలో త్రాగునీరు అందించేందుకు పైపులైను పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటికే వేసవికాలం ఎండలు తీవ్రమైనందున, వేగంగా పనులు పూర్తిచేసి, త్రాగునీటి ఇబ్బందులు తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అనంతపురం జిల్లా పామిడి మండలంలో వంక రాజు కాలంలో ఊరుదేవర జరగడం జరిగినది







**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు:** అనంతపురం జిల్లా పామిడి పట్టణం దగ్గర వంక రాజు కాలవలో ఊరుదేవర జరగడం పెద్ద విశేషం ఊరుదేవరలో ఎంతోమంది ఊరు వాడ అంతా కలిసి ఐకమత్యంతో దేవర జరుపుకున్నారు వంక రాజు కాలవలో సురేష్ ఆహ్వానం కొరకుఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా వచ్చారు.వంక రాజు కాల్వ లిసురేషులితన తమ్ముడుమా ఫ్రెండ్ నరేష్ ఇంటికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తన కుమారుడు ఈశ్వర్ వచ్చి విందు వినోదం కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో నాయకులు అంతా పాల్గొనడం జరిగినది

# సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు సభ





**,, ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, మార్చ్ 25** గ్రామ సర్పంచులతో ఈనెల తమ పదవీకాలంతో మండలంలోని సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు మండల అధ్యక్షులు చీ చీర్ల. సురేష్ యాదవ్ అధ్యక్షత వహించారు. మండలంలోని 10 గ్రామ పంచాయతీల సర్పంచులకు పార్టీలకతీతంగా శాలువాలు కప్పి, పూలమాలతో సన్మానం చేసి వారి సేవలను పలువురు నాయకులు, అధికారులు పొగిడారు, మొదట సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎస్వి నారాయణరెడ్డిని, కొండపేట సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్, ఉప్పర్ పల్లె సర్పంచ్ శ్రీలక్ష్మిని, శివలపల్లె సర్పంచ్ ఉమ్మడి సుదర్శన్ రెడ్డిని, బలిసింగాయపల్లె, రామనపల్లె, కుక్కరాయపల్లె సర్పంచ్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ చీర్ల .సురేష్ యాదవ్ మండలంలోని



సర్పంచులు పార్టీలకు అతీతంగా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ మండల కన్వీనర్ జీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో నేను కూడా సర్పంచ్ గా పని చేశానని చెన్నూరు పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించానని మీరు కూడా మీ గ్రామాలను అభివృద్ధి చేయడం వల్ల మీకు మంచి పేరు వచ్చిందని అన్నారు. మిమ్మల్ని సన్మానించే విధంగానే మీరు కూడా మీ వార్డు సభ్యులను సన్మానించి, వారి కి మంచి భోజనం ఏర్పాటు చేసే బాగుంటుందని అన్నారు. టిడిపి మండల కన్వీనర్ కల్లూరు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచుల తమ గ్రామాల అభివృద్ధికి ఎంత కృషి చేశారని వారి సేవలను కొనియాడారు, కడప మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఇందిరెడ్డి. శివారెడ్డి మాట్లాడుతూ సర్పంచులు తమ పదవీకాలంలో ఈతముగా తమ గ్రామాలను అభివృద్ధి చేయడంలో తమవంతు కృషి చేశారని అందుకు అధికారులు సహకారం మరువలేనిదని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్రావు, పంచాయతీ కార్యదర్శులు, ఎంఈఓ గంగిరెడ్

# విద్యుత్ శాఖ అధికారులకు!..విజ్ఞప్తి!..

**వి.ఆర్.పురం,మార్చి25(ప్రజాజ్యోతి)**వరరామచంద్రాపురం,మండలంబి.సి కాలనీ నివాసులమైన మేము,చేయు విజ్ఞప్తి ఏమనగా? మాకాలనీలో ప్రస్తుతం ఉన్న విద్యుత్"ట్రా న్స్‌ఫార్మర్" సామర్థ్యం సరిపోకనో లేదాఇతరసాం కేతికకారణాలవల్లనో,నెలకు రెండు,మూడు,సార్లు ఏదోఒక రిపేర్ వచ్చిపాడవుతోంది.దీనివల్ల అనేకఇబ్బందులు ఎదుర్కొంటున్నాము.



1:నిరంతర విద్యుత్ అంతరాయం, ట్రాన్స్‌ఫార్మర్ పాడైనప్రతిసారీ మరమ్మత్తులు జరగడానికి రెండు మూడు రోజులు సమయం పడుతోంది.దీనివల్ల కాలనీ అంతా చీకటిలో ఉండాల్సి వస్తోంది.

2:విద్యార్థులఇబ్బందులు పరీక్షల సమయంలో విద్యుత్ లేకపోవడంతో విద్యార్థులు చదువుకోవడానికి చాలాఇబ్బంది పడుతున్నారు.

3:వృద్ధులు,పిల్లలు,ఉక్కపోత దోమలవల్ల రాత్రి సమయాల్లో చిన్నపిల్లలు,వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

ఈ సమస్యపైస్థానిక విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినప్పటికీ, తాత్కాలిక మరమ్మత్తులు మాత్రమే జరుగుతున్నాయి తప్ప శాశ్వత పరిష్కారం లభించడంలేదు ఈవిషయంలో అధికారులు,ప్రత్యేక శ్రద్ధవహించి, మాకాలనీకి కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయాలని లేదా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచి, మాకు నిరంతరవిద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని,బి.సి,కాలనీ వాసులు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

## మానవత్వానికి మార్గదర్శి... భక్తులకు అండగా వినయ్ కుమార్

### ఎండలో అలమటించిన పాదయాత్రికులకు శీతల పానీయాల పంపిణీ

### సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే సామాజిక వేత్త



**ఎటపాక, మార్చి 25 (ప్రజాజ్యోతి):**నేటి సమాజంలో మానవత్వం క్రమంగా కనుమరుగవుతున్న తరుణంలో, తోటివారికి సాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఉందని తన సేవా కార్యక్రమాల ద్వారా నిరూపిస్తున్నారు సామాజిక వేత్త ముదిగొండ వినయ్ కుమార్. కాకినాడ జిల్లా పత్తిపాడు నుండి తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం రామాలయానికి కాలినడకన వెళ్తున్న భక్తులకు ఆయన అండగా నిలిచారు. ఎటపాక మండలం నెల్లిపాక గ్రామం మీదుగా ప్రయాణిస్తున్న భక్తులు ఎండ తీవ్రతతో అలమటిస్తుండటం గమనించిన వినయ్ కుమార్ వెంటనే స్పందించి వారికి శీతల పానీయాలు పంపిణీ చేశారు. దాహంతో అలసిపోయిన భక్తులకు ఉపశమనం కలిగిస్తూ తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆయన సేవలను ప్రశంసిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో ముందువరుసలో... వినయ్ కుమార్ సేవలు కేవలం ఈ కార్యక్రమంతో మాత్రమే పరిమితం కావు. రోడ్డు ప్రమాదాల సమయంలో వెంటనే స్పందించి బాధితులను ఆసుపత్రికి తరలించడం, అవసరమైన వారికి రక్తదానం చేయడం, ఆపదలో ఉన్నవారికి భరోసా కల్పించడం వంటి పలు సేవా కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొంటున్నారు.ఇలాంటి సేవా దృక్పథం కలిగిన వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని స్థానికులు కొనియాడుతున్నారు.

## బనగానపల్లెలో భారీ ఎత్తున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు

**బనగానపల్లె ప్రతినిదిప్రజా జ్యోతి మార్చి 25 :** బనగానపల్లె పట్టణంలో శ్రీ సీతారాముల కల్యాణానికి భారీ ఎత్తున ఏర్పాటుచేస్తున్నామని విలేకరుల సమావేశంలో తెలియ జేశారు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, తదితరులు పాల్గొన్నారు

## శ్రీసీతారాముల కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు!..

### శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!..



**వి.ఆర్.పురం,మార్చి25(ప్రజాజ్యోతి)**పోలవరం జిల్లా శ్రీరామగిరి,లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంపవిత్ర గోదావరి, శబరి,సంఘంలోకొండపైకొలువైన శ్రీసీతారాములదేవాలయం, అద్భుతమైనదేవాలయంగా ఎంతో కీర్తి ప్రతిష్టలు పొందింది.శ్రీసీతారాముల కల్యాణమహోత్సవాలకు శ్రీకారం చుట్టింది.భక్తులు,శ్రీవారి సేవకులు,అర్చకులు,దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, శ్రీసీతారాముల కల్యాణోత్సవానికి అవసరమైన,గోతితో వలిసిన తలంబ్రాలు,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ వాస్తావ్యాలు,కళ్యాణం అప్పారావు,సిద్ధంచేసి అందించారు.ఈఅద్భుతమైన కళ్యాణవేడుక స్వస్తిశ్రీ పరాభనామ సంత్సర చైత్రశుద్ధ నవమి శుక్రవారం అనగా 27:03:2026న ఉదయం10 గంటల నుండి 12:30 గంటల అభిషిక్త్ (లగ్నంలో )ముహూర్తంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషోత్తమా చార్యులు,దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,వివరించారు.అందరూ ఆహ్వానితులే!...

## చలి వేంద్రం ప్రారంభం




**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి మార్చి 25:** కోవెలకుంట్ల పట్టణంలోని గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద మరియు అంకాలమ్మ గుడి దగ్గర వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు అనంతరం గ్రామ పంచాయితి అధికారి జూ=ణ ప్రకాష్ నాయుడు మాట్లాడుతు వేసవిలో ప్రజల ధాహార్తి తీర్చాలన్న ఉదేశంతో చలివేంద్రాని ఏర్పాటు చేయడం అనందంగా ఉందని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల అధికారులు వర్కర్లు తదితరులు పాల్గోన్నారు

# రేపటి నుంచి గోరి స్వామి తిరుణాల ఉత్సవాలు

## నేటి నుంచి మూడు రోజులు పాటు ఉరుసు ఉత్సవాలు





### ఉరుసు రోజున భారీగా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు - దర్గా మూజవర్ పూల జబ్బార్

**దువ్వూరు,మార్చి 25 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రమైన దువ్వూరు సమీపంలోని పాత దువ్వూరులో వెలసిన ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం, శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ మక్కే షావలి ఖాదరి పురఫ్ ముక్కేషావలి రహమతుల్లా అలైహి గారి 559వ ఉరుసు మహోత్సవాలు మూడు రోజులు ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్నట్లు దర్గా ఖాదీము షేక్ పూల జబ్బర్ తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే,ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీగా తరలిరానున్నారు.నేడు నషాన్ జెండా, రేపు గ్రంధం,శనివారం రాత్రి ఉరుసు మహోత్సవం ప్రారంభమవుతుంది.మేళతాళాలు, ఫకీర్ల విన్యాసాల మధ్య పూల చాందిని,గంధాన్ని గ్రామంలో ఊరేగింపుగా దర్గాకు తరలిస్తారు.మార్చి 28 (శనివారం), ప్రధాన ఉరుసు వేడుకలు జరుగుతాయి.దర్గాను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. సాయంత్రం 6-30 గంటల నుండి భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాత్రి 8-30 గంటలకు ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తే ఖవ్వాలి కార్యక్రమం అలరించనుంది. దీర్ఘకాలిక వ్యాధులు, మానసిక సమస్యలతో బాధపడే వారు ఈ మహనీయుని దర్గాను సందర్శించి, వారి స్పర్శ పొందితే ఉపశమనం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. 29వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటలకు తహలీమ్ షాతేహ ముజావరు ఇంటి నుండి కార్యక్రమం నిర్వహించబడునని.కావున మండలంలోని భక్తులందరూ ఈ ఉరుసు మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు.

# ప్రజలతో కలిసి అన్న క్యాంటీన్‌లో భోజనం చేసిన కమిషనర్

**ప్రజాజ్యోతి (ప్రతినిధి), కడప -- మార్చి 25:** కడప నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర నేడు నగరపాలక సంస్థ పరిధిలోని జెడ్పీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన క్యాంటీన్‌లో అందిస్తున్న భోజనాన్ని స్వయంగా తీసుకుని, అక్కడికి వచ్చిన సామాన్య ప్రజలతో కలిసి భోజనం చేయడం విశేషంగా నిలిచింది.తదుపరి ఆయన ఆహార పదార్థాల నాణ్యత, వంట విధానం, పరిశుభ్రత ప్రమాణాలు మరియు క్యాంటీన్ నిర్వహణ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించారు. భోజనంలో ఉపయోగిస్తున్న పదార్థాల తాజాదనం, రుచితనం, పోషక విలువలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు.అలాగే



క్యాంటీన్‌కు వచ్చే లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు.



భోజన ధరలు, వసతులు, క్యూలైన్ నిర్వహణ, తాగునీటి సదుపాయాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు.

# పెద్దహ్యాటలో ఆధ్యాత్మిక వెల్లువ..

## వైభవంగా అమ్మవార్ల కుంభోత్సవం...!

### భక్తిశ్రద్ధల నడుమ గ్రామ దేవర ఉత్సవం





**హోళగుంద, మార్చ్ 25, ప్రజా జ్యోతి న్యూస్- :** గ్రామస్తులందరూ ఏకమై, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే గ్రామ దేవతల పండుగ(గ్రామ దేవర) బుధవారం పెద్దహ్యాట గ్రామంలో కన్నులపండువగా జరిగింది.గ్రామ దేవతలు శ్రీ బంగారమ్మ దేవి, శ్రీ కొల్లాపూరమ్మ దేవి, మరియు శ్రీ సుంకాలమ్మ దేవతల కుంభోత్సవ కార్యక్రమం అశేష భక్తజనవాహని మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు.దేవర ఉత్సవం సందర్భంగా పెద్దహ్యాట గ్రామం ఆధ్యాత్మిక శోభతో పులకించింది. ఉదయం నుంచే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం సంప్రదా యబద్ధంగా నిర్వహించిన కుంభోత్సవంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నైవేద్యా లు సమర్పించారు. స్థానిక గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.గ్రామం పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ దేవర ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ మరియు అన్నదానం కార్యక్రమం చేపట్టారు.

# మనోహర్ నాయుడుకు కళారత్న పురస్కారం...తోటివారికి స్ఫూర్తిదాయకం

### డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ ప్రశంసలు



**హోళగుంద, మార్చ్ 25, ప్రజా జ్యోతి న్యూస్ - :** జర్నలిజంలో నిబద్ధతకు నిదర్శనం సీనియర్ రిపోర్టర్ మనోహర్ నాయుడు అని,మనోహర్ నాయుడుకు లభించిన పురస్కారం తోటివారికి స్ఫూర్తిదాయకమని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ పేర్కొన్నారు. తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రతిష్టాత్మకంగా ఉగాది పురస్కారాలు - 2026 లో అవార్డు అందుకున్న ప్రముఖ సీనియర్ రిపోర్టర్ మనోహర్ నాయుడును మిక్కిలినేని వెంకట శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రిపోర్టర్ సేవలను కమిటీ అధ్యక్షుడు కొనియాడారు.జర్నలిజం రంగంలో నిబద్ధతతో పనిచేసే వారికి ఇలాంటి పురస్కారాలు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,ఇది తోటి వారికి ఎంతో స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.

# నేడు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం

### - ప్రజాప్రతినిధులు , అధికారులు హాజరు కావాలి

### - ఎంపీపీ కిల్లి ఉషారాణి



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నేడు గురువారం నాడు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ కిల్లి ఉషారాణి పత్రికా ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉన్న ఎంపీటీసీలు , సర్పంచులు ,వివిధ శాఖల అధికారులు అందరూ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ప్రతీ ఒక్క అధికారి మండలానికి సంబంధించిన పూర్తి వివరాలతో హాజరు అవ్వాలని తెలిపారు.

# ఏఐటియుసి 18 వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



**లక్కిరెడ్డిపల్లి మార్చి 25 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి ఏఐటియుసి రాష్ట్ర 18వ మహాసభలను విజయవంతం చేయాలని బుధవారం స్థానిక సచివాలయం సమీపంలో ఏఐటియుసి అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వర్రీ సురేష్ కుమార్, సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, కరపత్రాలు విడుదల చేశారు అనంతరం మాట్లాడుతూఏప్రిల్ 26 నుండి 29 వరకు తిరుపతిలో జరగనున్న ఏఐటియుసి 18వ రాష్ట్ర మహాసభలకు కార్మికుల, కర్షకుల హక్కులు, సంక్షేమం, ప్రస్తుత కార్మిక సమస్యలు, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటి ముఖ్య అంశాలపై చర్చించేందుకు కీలక వేదికగా నిలుస్తాయని తెలిపారు.దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం, కార్మికుల ఐక్యతను మరింత బలోపేతం చేయడం, శ్రమ చట్టాల పరిరక్షణ కోసం పోరాటాలకు దిశానిర్దేశం చేయడం ఈ మహాసభల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నేలపాటి శ్రీనివాసులు, ఏఐటీయూసీ మండల నాయకులు శేఖర్, రాజు, రెడ్డి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లె పట్టణానికి చెందిన పేద వారికి ఇళ్ల పట్టాలు వివాలి




**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 25 :**బనగానపల్లె పట్టణంలో కూటమి ప్రభుత్వం ఇంటి పట్టాల విషయమై ఆర్డిఓ గారు ఎమ్మార్వో గారికి బనగానపల్లి చుట్టుపక్కల గవర్నమెంట్ భూమి మరియు ఎస్ ఆర్ బి సి భూములను సెర్చ్ చేయమని కూటమి ప్రభుత్వ =ఒదీమంత్రి, బీసీ జనార్దన్ రెడ్డి గారు గత సంవత్సరం నుండి రెవిన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు కూడా ఆ పని మీదనే ఉన్నారు. కానీ కొన్ని పార్టీలు వారు బనగానపల్లె ప్రజలను ఇంటి పట్టాల విషయంలో పార్టీ వారి చేతుల మీద ఇచ్చేటట్లు అంతా వారే ఇంటి పట్టాలు చేస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్నారు. బనగానపల్లె పట్టణ పేద బడుగు బలహీన ప్రజలు కలవారిని గుర్తించి పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. మినిస్టర్ జనార్దన్ రెడ్డి గారు తన సొంత డబ్బుతో భూమిని కొని పేద ప్రజలకు ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి పట్టాలు పంచటానికి కూటమి ప్రభుత్వము మాట నిలుపుకుంటుందని ప్రజలు ఈ విషయం గమనించాలి.కాలింగిరి రాముడు అన్నారు. కావున బనగానపల్లె పట్టణ ప్రజలు కొద్దిగా సమయ పాలన కలిగి ఉండాలని బిజెపి గిరిజన సమాఖ్య కాలింగిరి రాముడు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వదూవరులను హాశీర్వదించిన టిడిపి నాయకులు



**బనగానపల్లె (కోవెలకుంట్ల)ప్రజా జ్యోతి మార్చి 25 :** బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల మండలంలోని పొట్టిపాడు గ్రామం నివాసి అయినా, ప్రస్తుత కోవెలకుంట్ల వీఆర్వో, అయినా గండే. ఓబులేసు సార్ గారి ద్వితీయ కుమారుడు కి కోయిలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామ నివాసి అయినటువంటి భోధనం. నరసింహుడు మరియు జీవం మల కనిష్ట పుత్రిక అయిన భోధనం. దేవి లా వివాహమునకు హాజరైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు, మాజీ మండల అధ్యక్షులు గౌరవనీయులు పెద్దలు బీవీ, ప్రసాద్ రెడ్డి గారు మరియు మడకశిర పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ భోధనం. నాగన్న సార్ గారితో పాటు ప్రస్తుత జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు భోధనం. బాల నాగన్న తదితర మహిళలు పాల్గొన్న

# హోళగుందలో ఈదురుగాలులతో భారీ వర్షం

### నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

### మామిడి రైతులకు అపార నష్టం



**హోళగుంద, మార్చి 25, ప్రజా జ్యోతి న్యూస్ -** మండల కేంద్రమైన హోళగుందతో పాటు సమీప గ్రామాల్లో మంగళవారం రాత్రి ఒక్కసారిగా విరుచుకుపడిన ఈదు రుగాలుల బీభత్సానికి భారీ వర్షం తోడయ్యింది. ఈదు రుగాలుల ధాటికి హోళగుంద, పెద్దహ్యాట, చిన్నహ్యాట, సులువాయి గ్రామాల్లో భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. దీని ప్రభావంతో పలుచోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు నేలకొరిగాయి. ఫలితంగా ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.అధికారులు స్పందించి విద్యుత్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని రైతులు,స్థానికులు కోరుతున్నారు.మండల వ్యాప్తంగా సగటున 32.2 మిల్లీమీటర్ల భారీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం ఇప్పుడిప్పుడే కాపుకు వస్తున్న మామిడి తోటలపై కోలుకోలేని దెబ్బ తీసింది. గాలుల ధాటికి కాయలు రాలిపోవడంతో పెట్టుబడి కూడా దక్కదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షం ధాటికి పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు స్థానికులు కోరుతున్నారు.

# ఈ నెల 29 న తాడివలస లో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొనున్న ఎమ్మెల్యే కూన రవికుమార్
- పార్టీ కేడర్ హాజరు కావాలి
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- సర్పంచ్ తమ్మినైన మణెమ్మ



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** తాడివలస గ్రామ పంచాయతీ లో ఇటీవల కాలంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి గ్రామదేవత వరకు నిర్మించిన సి.సి రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమం ఈ నెల 29 వ తేదీ ఆదివారం నాడు మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించడం జరుగుతుందని స్థానిక సర్పంచ్ తమ్మినైన మణెమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆమదాలవలస శాసన సభ్యులు ,రాష్ట్ర పి.యు.సి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని పేర్కొన్నారు.అలాగే గ్రామంలో ఉన్న ప్రజా కళావేదిక ప్రాంగణంలో సాయంత్రం ఐదు గంటల నుంచి "శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మహోత్సవం" వైభవంగా జరిపించటం జరుగుతుందన్నారు.ఈ కళ్యాణం లో ఎమ్మెల్యే కూన రవికుమార్ కుటుంబ సమేతంగా హాజరు కానున్నారని పేర్కొన్నారు. కావున మండల పార్టీ కేడర్ హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సూర్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన యువనేత తమ్మినేని నాగ్



**బూర్జ , ప్రజాజ్యోతి న్యూస్:** బూర్జ మండలం తోటాడ గ్రామంలో పాలవలస సూర్యనారాయణ కుటుంబాన్ని వైయస్సార్ పార్టీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో పాలవలస సూర్యనారాయణ మృతి చెందారు. బుధవారం వారి నివాసంలో ఆయన కుమారులను పరామర్శించిన చిరంజీవి నాగ్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, జడ్పిటిసి బెజ్జపురం రామారావు, రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు, స్థానిక సర్పంచ్ సుర ఆనందరావు వైస్ సర్పంచ్ వెంకటరమణ మండల యువజన అధ్యక్షుడు మామిడి శ్రీను కొల్లివలస సర్పంచ్ జీడి వేణు గార రాంబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శాసన మండలి విపక్ష నేత బొత్సకు పరామర్శ

పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) దుంపల రామారావు



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణని విజయనగరంలో ఆయన స్వగృహం వద్ద బుధవారం నాడు వైకాపా రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) , కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు పరామర్శించారు. ఈ మధ్య కాలంలో అనారోగ్యం పాలు అయి ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్న బొత్స యోగక్షేమాలను రామారావు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడి ప్రజా సేవలో తిరిగి చురుకుగా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో పదవుల కంటే ఆత్మీయ అనుబంధాలే మిన్న అని ఈయన పరామర్శ నిరూపించింది. ఈ కార్యక్రమంలో చింతాడ సూర్యనారాయణ,సనపల నారాయణరావు,పైడి త్రిమూర్తులు, ,పైడి రామక్రిష్ణ రావు, సీపాన వెంకట రమణ, గురుగుబెల్లి వాసు,గురుబెల్లి లక్ష్మణ రావు,బాడాన కృష్ణ, పైడి లోకనాధం, తీర్లంగి కృష్ణ మోహన్, యర్లంకి ధర్మారావు, పొన్నాడ సత్యం, బాడాన ఈశ్వర రావు,కూన రాజారావు, బొడ్డేపల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలిపై అత్యాచారం చేసిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

-- దివ్యాంగుల మహిళా అధ్యక్షురాలు కనక లక్ష్మి ఆగ్రహం ..



**కాకినాడ జిల్లా కోటనందూరు సంఘవాక :** గ్రామానికి చెందిన చెవిటి మూగ దివ్యాంగురాలపై జరిగిన అత్యాచారం న్యాయం చేయడం గురించి..

**డిమాండ్ల ...** 1. దివ్యాంగురాలు కుటుంబానికి తక్షణసాయంగా ప్రభుత్వం వారు10. లక్షల రూపాయలు ప్రకటించాలి 2. బాధితు రాలుపై అవమానుష దాడి చేసిన వ్యక్తులపై దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం సెక్షన్ 92 ఏ కేసు నమోదు చేయాలి. 3. బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలి. 3. దీనిపై దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉన్నత అధికారులు, మంత్రులు, కాకినాడ జిల్లా చెందిన ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలి. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఓ ప్రకటనలో తెలియజేశారు ఈ విషయంపై దివ్యాంగు హక్కుల పరిరక్షణ సేవా సమితి మహిళా అధ్యక్షురాలు మొగలి కనకలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆర్డీటీ సంస్థ కు ఎప్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు కి, రాష్ట్ర కేబినెట్ కు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు

**గుంతకల్లు మార్చి 25 (ప్రజా జ్యోతి):** స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందర ఆర్డీటీ సంస్థ కు ఎప్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసినందుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు కి, రాష్ట్ర కేబినెట్ కు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపా రు. రాష్ట్రంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ పేదల పక్షాన కూడు గూడు చదువు చెప్పిన సంస్థ ఆర్డిటి. పేదల పక్షాన నిలిచి , బడుగు బలహీన వర్గాలకు ఉండడా నికి ఇల్లు చదువు కోడానికి పుస్తకాలు బట్టలు, పేద విద్యార్థులకు అంది స్తూ, అనంతపురం జిల్లా కరువు కాటకాలు తో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్న జిల్లా అనంతపురం జిల్లా ఎడారి జిల్లా కావున ఈ జిల్లాలో స్వర్గీయులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారు 1969లో స్పెయిన్ దేశం నుండి అత్యంత పేదరికం తో అల్లాడుచున్న అనంతపురం జిల్లాని దత్తత తీసుకొని పీడిత షెడ్యూల్ కులాలను షెడ్యూల్ ట్రై బ్ కులాల పేద పిల్లలకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగుని నింపిన మహనీయు లు స్వర్గీయ ఫాద ర్ విన్సెంట్ ఫెర్రర్, రూరల్ డెవలప్మెంట్ సంస్థ ఆర్డిటి. ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసి నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ ఆర్ జే ప్రకాష్ మాదిగ నాయక త్వం వర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు ధన్య వాదములు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ దాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాయ లసీమ అధికార ప్రతినిధి హెచ్ అక్కులప్ప మాదిగ, దండోరా రాయలసీమ కార్యదర్శి ఎం సి సుంకన్న మాదిగ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సింగనమల డివిజన్ కమిటీ సభ్యులు బండారు కుళ్లాయప్ప, నాయకులు తరిమెల ఓబులేసు, గుంతక ల్ మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ, గుంతకల్ టౌన్ నాయకులు రాంబాబు మాదిగ నాగార్జున మాదిగ, మండల యువసేన ఉపాధ్య క్షులు వన్నూరప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు ప్రభాకర్ మాదిగ, భాస్కర్ మాదిగ, మహిళ కమిటీ సభ్య లు, లతా మాదిగ, చాట్ల నారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామగిరిలో వైభవంగా శ్రీసీతారాములకళ్యాణ ఏర్పాట్లు!..

పనులను పర్యవేక్షించిన అధికారులు,ప్రజా ప్రతినిధులు!..

**వి.ఆర్.పురం,మార్చి25(ప్రజాజ్యోతి) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీరామగిరిలోఈనెల 27 శుక్రవారం జరగనున్న శ్రీసీతా రాముల కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు వేగవంతమ య్యాయి.ఈ వేడుకను అత్యంతవైభవంగా నిర్వహించేందుకు, శ్రీరామగిరి దేవాలయకమిటీ సభ్యులు, ప్రభుత్వఅధికారులు మరియు స్థానిక నాయకులుసమన్వయంతో కసరత్తుచేస్తు న్నారు.బుధవారం ఆలయప్రాంగణాన్ని సందర్శించినబృందం, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై క్షేత్రస్థాయిలో చర్చిం చారు.కళ్యాణ వేదికఅలంకరణ,భక్తులకోసం చలువపందిళ్ళు ,తాగునీరు మరియు క్యూ లైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు.

**ప్రధానాంశాలు:**?క్షేత్రస్థాయి పరిశీలన ఆలయ కమిటీ సభ్యులు మరియు అధికారులు కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ?సౌకర్యాల కల్పన ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బందులుకలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**సమన్వయం:** ఉత్సవం ప్రశాంతంగా,భక్తిశ్రద్ధలతో జరిగేలా చూడాలనికమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు,స్థానిక ప్రభుత్వ అధికారులు మరియు ప్రముఖ రాజకీయనాయకులు పాల్గొని తమ సూచనలను అందించారు. స్వామివారి కళ్యాణాన్ని వీక్షించేందుకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశంఉండటంతో, అందుకుతగ్గట్టుగా! కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.





# ఒమ్మంగి గ్రామంలో మురళిరాజు గారు పర్యటన

**కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ :** పత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు పెట్రోల్ బంక్ ఎదురుగా బాబు కాలనీ నూతనంగా నిర్మించిన శ్రీ సీతా రాములు రామాలయం పునర్నిర్మాణ,విగ్రహ ప్రతిష్ట కార్య క్రమంలో పాల్గొని సీతారాముల వారిని దర్శించుకుని ఆలయ కమిటీ వారికి 100,000 రూపాయలు విరాళాలు అందజేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న లిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఒ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుడ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ప్రత్తి పాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ ,రామిశెట్టి దొరబాబు ,ముమ్మిడి వీరబాబు ,తోలేటి శేఖర్ ,గంట లచ్చబాబు(బుజ్జి), సుంకర తమ్మారావు ,గంట చిట్టిబాబు ,దేశెట్టి దుర్గాప్రసాద్ ,ఓరుగంటి వెంకన్నబాబు ,గొర్ల తాతబాబు ,నార్లంక వెంకన్న బాబు ,దారా నూకరాజు ,రామిశెట్టి శివ ,ఉగ్గినాలా వీరబాబు ,ఓరుగంటి నాగేశ్వరరావు ,దేశెట్టి శ్రీను ,సమ్మంగి నాగే శ్వరరావు ,తేటకాయల రామకృష్ణ ,తేటకాయల శ్రీను,గోరగడ్ల సోమరాజు ,ఉగ్గినాలా నానాజీ ,ప్రత్తిపాడు ఎంపిటిసి సేంద్రిపు భాస్కర్ రావు ,బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు ,గోనగల అజయ్ ,దాడి పుత్తయ్య ,తూపాటి బాబ్జి ,తిమ్మిశెట్టి రాజా ,మద్రి సుబ్బారావు గారు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు





# జువ్వి గూడెం గ్రామాలో రైతన్న మీకోసం ...

అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్





**చింతూరు. మార్చి 25 ప్రజా జ్యోతి :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు. నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ బాబు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష భాస్కర్ సూచనల మేరకు రైతన్న మీకోసం కార్యక్రమం జువ్వి గూడెం గ్రామంలో బుధవారం నిర్వహించడం జరిగింది. రైతులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చింతూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ వివరించడం జరిగింది. అనంతరం డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం, అన్నదాత సుఖీభవ కార్యక్రమం లో భాగంగా సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు, బసంతి గంగా,బాలకృష్ణ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



**బుట్టాయగూడెం మార్చి 25(ప్రజాజ్యోతి):-** గిరిజన చట్టాలకు అనుగుణంగా పోడు భూముల్లో సాగు చేస్తున్న గిరిజనులకు హక్కులు కల్పించి, పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ గిరిజన సమీకృత అభివృద్ధి ఏపీఓ పి జగన్నాథరావుకు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెడ్డికోపల్లి, మెట్టగూడెం, పద్మవారిగూడెం, నందాపురం, లక్ష్మ్మదుగూడెం, కంద్రికగూడెం, టి కట్టుపల్లి, నిమ్మలగూడెం, తూర్పు రేగులగుంట, గురుగుమిల్లి, సీతప్పగూడెం, బుద్ధులవారిగూడెం గ్రామాల్లో అనేకమంది గిరిజనులు గత 35 సంవత్సరాలుగా పోడు భూములపై ఆధారపడి సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారనివారన్నారు. ఆ భూములపై ఏళ్ల తరబడి జీవిస్తున్న గిరిజనులకు భూ హక్కు పత్రాలు మంజూరు చేసి రెవిన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు చేయాలని వేడుకుంటున్న అధికారులు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాలయాలు, గిరిజన చట్టాలు ఉన్నప్పటికీ అధికారులు వాటిని తుంగలో తొక్కుతూ గిరిజనులను గాలికి వదిలేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఏజెన్సీలోని చట్టాలకు అనుగుణంగా అధికారులు స్పందించి చిత్తశుద్ధితో గిరిజనుల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. పోడు భూముల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి గిరిజనులకి పోడు భూముల పట్టాలు మంజూరు చేసి రెవిన్యూ రికార్డుల్లో వారిని చార్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి సిపిఐ సహాయ కార్యదర్శులు బేతి కిషోర్, కొప్పుల నాగరాజు, తెల్లం మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తే బెదిరిస్తారా..!

-గొల్లప్రోలు బిజెపి పట్టణ అధ్యక్షుడు మధు ఆగ్రహం ....

,,,,,మాఫియా అక్రమాలు అరికట్టేందుకు ప్రయత్నిస్తే అధికారులతో కలిసి బెదిరింపులా,,,,,.

పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గంలో అసలు ఏం జరుగుతుంది.

రేషన్ మాఫియా ఇంత రెచ్చిపోతున్న సరే అధికారులు ఏం చేస్తున్నారు.

సీల్ ది షిప్ అన్న పవన్ కళ్యాణ్ నియోజవర్గంలో ఏకంగా. రేషన్ బియ్యం, గోవద, జరుగుతున్న అధికార యంత్రంగా ఏం చేస్తుంది.

అధికారులు మామూలు మత్తులోకి దూకుతున్నారా...

కూటమిలో ఉన్న బిజెపి నాయకులను బెదిరిస్తారా....




**గొల్లప్రోలు, ప్రతినిధి ..శివారెడ్డి..:** గొల్లప్రోలు మాఫియా అక్రమాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తుం టే కొంతమంది అధికారులతో కలిసి తనను బెదిరిస్తున్నారని భారతీయ జనతా పార్టీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధు మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో విచ్చలవిడిగా రెచ్చిపోతున్న రేషన్ మాఫియా,గో మాఫియా ఆగడాలను అడ్డుకునేందుకు తాను పోరాడుతుంటే తనకు సహకరించవలసింది పోయి గొల్లప్రోలుకి చెందిన కొంతమంది ముసుగు ధరించిన వ్యక్తులు అధికారులకు చెప్పుడు కొట్టు మాటలు చెప్పి తనను బెదిరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పేదల బియ్యాన్ని అక్రమంగా బ్లాక్ మార్కెట్ కి తరలించి ప్రభుత్వ సొమ్మును దోచుకునే మాఫియా పైన,హిందువులు పవిత్రంగా పూజించే గోవులను హింసించి అత్యంత కిరాతకంగా వధిస్తూ అక్రమ రవాణా చేస్తున్న గో మాఫియా అరాచకాల పైన తన పోరాటం నిరంతరాయంగా సాగుతుందన్నారు. అక్రమార్కుల చేస్తున్న వ్యాపారాల జోలికి వెళ్లొద్దని తనను ఎవరు భయపెట్టిన భయపడే వారిని కాదని అన్నారు. తాటాకు చప్పుళ్ళకు బెదిరే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. తనను చంపేస్తానని బెదిరించిన ప్రాణ త్యాగానికైనా సిద్ధమవుతాను తప్ప గొల్లప్రోలు కేంద్రంగా జరిగే అక్రమ కార్యకలాపాలను వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పైపులైన్ కుమరమ్మతులు



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి మార్చి 25 :** కోవెలకుంట్ల పట్టణంలోని SRBC ఆఫీస్ దగ్గర ఇందిరమ్మ కాలనీ పైప్ లైన్ కుబుదవారం మరమ్మతులు నిర్వహించారు పైపులైన్ దెబ్బతిని నీటి సరపరకు అంత రాయం ఏర్పడటంతో గ్రామస్తులు ఈవిషయాని EORD ప్రకాష్ నాయుడు దృష్టికి తీసుకరావడంతో ఆయన స్పందించి వెంటనే మరమ్మతుల పనులు చేయించారుఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు పాల్గోన్నారు

# పర్యావరణం అడవులు జీవవైవిద్యం పై అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ కవి రచయిత జయరాజు

**చింతూరు– మార్చి25 ప్రజా జ్యోతి :** అటవీశాఖ అవగాహన సదస్సులో భాగం పర్యావరణ, జీవవైవిద్యం అటవీ జంతువుల సంరక్షణ, అడవిలో నిప్పు పెట్టటం పై అవగాహన కలిగించేం దుకు కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చింతూరు మండల పరిధిలో వివిధ పాఠశాలలోని విద్యార్థి విద్యార్థులకు క్విజ్, వకృత్వా, వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. అందులో 40 మంది విజేతలను ఎంపిక చేయడం జరిగింది. వారందిరితో పాటు 500 మంది పైగా విద్యార్థిని విద్యార్థులకు వి ఎస్ ఎస్ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలకు, ఫారెస్ట్ సిబ్బందికి, అటవీ సంరక్షణ, వన్యప్రాణిరక్షణ, అడవిలో కారు చిచ్చు పెట్టడం వంటి అంశాలపై అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమానికి డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ రవీంద్రనాథ్ రెడ్డి, అద్యక్షత వహించారు. ప్రముఖ సినిరచయిత, పర్యావరణ వేత్త, కవి అయిన జయరాజు ముఖ్య అతిధి గా హాజరుకాగా, మన్యం కవి నూనె రమేష్ గౌరవ అతిధి గా హాజరయి నారు. సభను ఉద్దేశించి ప్రసంగి స్తూ జయరాజు అడువుల విలువలనను పర్యావరణ పరిరక్షణ చేస్తామని వచ్చిన సభ్యులందరితో ప్రతిజ్ఞ చేయిం చినారు. నూనె రమేష్ ప్రసంగిస్తూ గిరిజనుల అస్తిత్వం అడివితో ముడిపడియున్నదని దానిని పరిరక్షించుకోవాలసిన భాద్యత గిరిజనులపై మరింత ఉన్నదని తెలిపినారు. సభాధ్య క్షులు డి రవీంద్రనాథ్, మాట్లాడుతూ అటవీ సంరక్షణలో ప్రజ లు, వివిధ శాఖలు అటవి శాఖతో కలిసి పర్యావరణను పరి రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమములో భాగ ముగా వివిధ స్కూల్స్ నుండి వచ్చి విద్యార్థిని విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలతో నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమములో ఎటువంటి ప్లాస్టిక్ వస్తువులు గాని, ప్లాస్టిక్ ప్లేట్స్ గాని, గ్లాసులు గాని వినియోగించకుండా పూర్తిగా పర్యావరణ హితంగా నిర్వహించటం జరిగినది.




# గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి దివ్యాంగుడు మృతి



**కాకినాడ జిల్లాప్రతినిధిబోర శివా రెడ్డి.:** గొల్లప్రోలు మండల పరిధి చెందుర్తి 16 నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దివ్యాంగుడు మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాలు పరిశీలిస్తే చెందుర్తి గ్రామానికి చెందిన యరగాతపు దుర్గారావు(33) బహిర్భూమికి వెళ్లి వస్తానని ఇంటి వద్ద చెప్పి సుమారు రాత్రి 10 గంటల సమయంలో బైటకి వెళ్లాడు.అనంతరం తిరిగి ఇంటికి వెళ్లేందుకు చెందుర్తి జంక్షన్ వద్ద బైపాస్ రోడ్డు దాటుతుండగా కత్తిపూడి నుండి రాజమండ్రి వైపుగా ప్రయాణిస్తున్న గుర్తు తెలియని వాహనం అతి వేగంగా దుర్గారావు ను ఢీ కొట్టి వెళ్ళిపోయింది.ఈ ప్రమాదంలో దుర్గారావు క్రింద పడిపోగా అతని పై నుండి వాహనం చక్రాలు వెళ్లిపోవడంతో శరీరం నుజ్జు నుజ్జు అయ్యి శరీర భాగాలు బయటకు రావడంతో దుర్గారావు అక్కడికక్కడే మరణించాడు. సమాచారం తెలుసుకున్న గొల్లప్రోలు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నట్లు మృతుడు బంధువులు తెలిపారు.సుమారు 8 సంవత్సరాల క్రితం మృతుడు దుర్గారావు రైలు ప్రమాదంలో రెండు కాళ్ళు కోల్పోయాడు. ప్రస్తుతం దుర్గారావు కుటుంబం ప్రభుత్వ నుండి వికలాంగ పెన్షన్ ఆధారంగానే జీవిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. దుర్గారావు మృతితో అతని కుటుంబం జీవనాధారం కోల్పోయినట్లు తెలిపారు. మృతుడు దుర్గారావు భార్య ఫిర్యాదు మేరకు ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లప్రోలు ఎస్సై నౌడు రామకృష్ణ తెలిపారు.

# ఒమ్మంగిలో రామాలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ముదునూరి

--ఆలయానికి రూ.లక్ష విరాళం

**కాకినాడ జిల్లా మార్చి : 25( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో నూతనంగా పునః నిర్మించిన రామాలయంలో శ్రీ శ్రీ శ్రీ రామచంద్ర మూర్తి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన వైసిపి నరసాపురం పార్లమెంట్ పరిశీలికులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజుకి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఆయన స్వామి వారిని దర్శించుకుని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజు మీడియాతో మాట్లాడుతూ ఏడాది పాటు రామాలయాన్ని పునః నిర్మించడానికి కృషి చేసిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.తన వంతు సహాయంగా ఒక లక్ష రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేస్తున్నానన్నారు. భవి ష్యత్తులో ఈ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.





# ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎస్సై



**దొర్నిపాడు. ప్రజాజ్యోతి. మార్చి 25.( టి.అఖిల్ రిపోర్టర్ ) :** దొర్నిపాడు మండలలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని మండల ప్రజలకు ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు. గరిష్టంగా 39.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ నేపథ్యంలో ఎస్సై మాట్లాడుతూ. ప్రజలు ఎండల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని అలాగే ఏపీ ఎస్ డి ఎంఎ వారి సమాచారం మేరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. అవసరం ఉంటే తప్ప అనవసరంగా ఎవ్వరు ఎండలకు బయట తిరగవద్దని ఎస్సై సూచించారు.

# జిల్లాలో గ్యాస్ కొరత లేదు: 3,389 సిలిండర్లు సిద్ధం




**బాపట్ల మార్చి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఎల్‌పీజీ గ్యాస్ కొరత లేదని, ప్రజల అవసరాలకు సరిపడా 3,389 సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని డీఎస్ఓ జమీర్ బాషా తెలిపారు. అపోహలను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని సూచించారు.బాపట్ల, మార్చి 25: జిల్లాలో గ్యాస్ సరఫరా సాధారణంగానే కొనసాగుతుందని డీఎస్ఓ బుధవారం తెలిపారు. జిల్లాలోని 27 గ్యాస్ ఏజెన్సీలపై ప్రత్యేక అధికారులను నియమించి, జిల్లా మరియు డివిజనల్ స్థాయిలో పర్యవేక్షణను కట్టుదిట్టం చేశామని పేర్కొన్నారు. వినియోగదారులు అవసరానికి మించి సిలిండర్లను నిల్వ చేయవద్దని హెచ్చరించారు.సింగిల్ సిలిండర్ ఉన్న వారు 25 రోజుల తర్వాత, రెండు సిలిండర్లు ఉన్న వారు 35 రోజుల తర్వాత మాత్రమే బుకింగ్ చేసుకోవాలని సూచించారు. బుకింగ్ చేసిన తర్వాత 7 రోజుల్లోగా సిలిండర్లు అందుతున్నాయని తెలిపారు. గ్యాస్ కొరత వస్తుందనే భయంతో వరుసగా ఆన్‌లైన్ బుకింగ్‌లకు వెబ్ పోర్టల్ అనుమతించదని స్పష్టం చేశారు.సంక్షేమ వసతి గృహాలు మరియు అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతుందని తెలిపారు. గృహ అవసరాల సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే నిత్యావసరాల చట్టం–1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్యాస్‌కు సంబంధించిన సమాచారం కోసం కంట్రోల్ రూమ్ నంబర్ 94932 47765 ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# యువత భవిష్యత్తు చిద్రం కావొద్దు.. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి







తోటపల్లిలో పోలీసుల ఆధ్వర్యంలో భారీ అవగాహన సదస్సు

గంజాయి రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ

**ఎటపాక, మార్చి 25 (ప్రజా జ్యోతి):** నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకోవద్దని, మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలీసులు పిలుపునిచ్చారు. పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు, చింతూరు సబ్ డివిజన్ అదనపు ఎస్పీ బి. హేమంత్ కుమార్ పర్యవేక్షణలో బుధవారం ఎటపాక మండలం తోటపల్లి గ్రామంలో "మాదక ద్రవ్యాల నియంత్రణ – చైతన్య అవగాహన సదస్సు" ఘనంగా నిర్వహించారు.

**మత్తుతో ముప్పు కొనితెచ్చుకోవద్దు:** ఈ సందర్భంగా ఎటపాక సిఐ ఎం. కన్నపరాజు మరియు ఎస్సై జి. అప్పలరాజు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో యువత గంజాయి వంటి ఇతర మత్తు పదార్థాల బారిన పడటం ఆందోళన కలిగించే విషయమన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కేవలం ఆరోగ్యం మాత్రమే కాకుండా, కుటుంబ గౌరవం మరియు సామాజిక ప్రతిష్ట దెబ్బతింటాయని హెచ్చరించారు. నేర ప్రవృత్తి పెరగడానికి మాదక ద్రవ్యాలే ప్రధాన కారణమని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

**ప్రజా చైతన్యమే రక్షణ కవచం:** గ్రామాల్లో గంజాయి సాగు లేదా రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం గ్రామ ప్రజలు, యువతతో కలిసి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, సమాజ మార్పు కోసం కృషి చేస్తామని పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పోలీసుల చొరవతో నిర్వహించిన ఈ సదస్సు గ్రామస్తుల్లో ప్రత్యేక చైతన్యాన్ని నింపింది

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

### భక్తులను పాల్గొనమని నిర్వాహకుల విజ్ఞప్తి



**ఎటపాక, మార్చి 25 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నేరుకొయ్యపాడు (గౌరీదేవిపేట) గ్రామంలో దశాబ్దాలుగా కొలువై ఉన్న శ్రీ సీతా రామచంద్రస్వామివారి దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారి దివ్య కళ్యాణాన్ని దర్శించేందుకు సమీప ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని, కృపాకటాక్షములకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. కళ్యాణ మహోత్సవం అనంతరం మహా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆత్మ -- RPL కార్యక్రమం కింద రైతులతో కేవీకే బనవాసి సందర్శన

### డాక్టర్ కే రాఘవేంద్ర



**ఎమ్మిగనూరు మార్చి 24(ప్రజాజ్యోతి ):**కోడుమూరు మండలానికి చెందిన 30 మంది ప్రగతిశీల రైతుల కోసం ఆత్మ (ూాహీూ) ఆధ్వర్యంలో రికగ్నిషన్ అఫ్ ప్రైర్ లెర్నింగ్ (=ూూ) కార్యక్రమం కింద ఒక ఎక్స్‌పోజర్ విజిట్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని హీూూ రవిప్రకాశ్ ప్రవేశపెట్టగా, రైతులలో ప్రాయోగిక జ్ఞానం మరియు నైపుణ్యాలను పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యం.ఈ సందర్భంగా రైతులు కృషి విజ్ఞాన కేంద్రం (ఖఎఖ), బనవాసి ను సందర్శించారు. వారికి కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి స్వాగతం పలికారు. కేవీకే యొక్క లక్ష్యాలు మరియు ప్రధాన కార్యకలాపాలను రైతులకు వివరించారు.కేవీకే శాస్త్రవేత్తలు డా. టి. శ్రీచందన, డా. వై. మౌనిక, డా. ఎం.వి. నిరంజన్ రెడ్డి క్రింది అంశాలపై సాంకేతిక అవగాహన కల్పించారు:

రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఫ్రీూాం) ప్రాముఖ్యత మరియు నిర్వహణపత్తి మరియు ఆముదం పంటలలో అధిక సాంద్రత సాగు పద్ధతి (ఎఖూూ)మట్టిపరీక్షలు మరియు పోషక నిర్వహణ పద్ధతులువేసవి కాలంలో పంటలు మరియు పశువుల సంరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తలుఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా రైతులను కేవీకే ప్రదర్శన మరియు విత్తనోత్పత్తి క్షేత్రాలకు తీసుకెళ్లి, వేరుశెనగ మరియు అశ్వగంధ పంటల సాగు విధానాలను ప్రదర్శించారు. ఈ ఫీల్డ్ విజిట్ ద్వారా రైతులకు ఆధునిక సాంకేతికతలు మరియు ఉత్తమ వ్యవసాయ పద్ధతులపై ప్రత్యక్ష అనుభవం లభించింది.ఈ కార్యక్రమం లో రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ చైర్మన్ నాగేంద్ర ఆధ్వర్యంలో సర్వ నరసింహస్వామి హుండీ లెక్కింపు.

### రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం...7,04,796-00 రూపాయలు



**శిరివెళ్ళ మార్చి 25 ప్రజా జ్యోతి న్యూస్ :**నంద్యాలబి గిద్దలూరు జాతీయ రహదారిలో అభయరన్యంలో మహదేవపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి వారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకలను లెక్కింపు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర, ఈవో జయ చంద్రారెడ్డి తెలిపారు. ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర ఆధ్వర్యంలో ఈవో జయ చంద్రారెడ్డి అధ్యక్షతన దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కొనసాగించారు.సర్వ నరసింహ స్వామి ఆలయంలో సీసీటీవీ నిఘా నీడలో, పోలీసు వారి సిబ్బందితో ,బాలాజీ ట్రస్ట్ సేవకుల సహాయంతో లెక్కింపు ప్రక్రియను చేపట్టి, హుండీ లెక్కింపు ద్వారా రికార్డు స్థాయిలో ఆదాయం సమర్పించారు.హుండీ లెక్కింపులో 7,04,796 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈఓ జయ చంద్ర రెడ్డి, ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర తెలిపారు. హుండీ లెక్కింపు తర్వాత ఆలయ ప్రత్యేకతను బట్టి వేద పండితులైన రంగనాయకులు, పవన్ వారితో అధికారులు, భక్తులు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్న, బి. మధు, భాస్కర్ రెడ్డి,శ్రీనివాసులు, గాలి నరసింహులు, మల్లన్న, భక్తులు ,తదితరులు, పాల్గొన్నారు.

**శ్రీరామనవమి పండుగకు ప్రత్యేక పూజలకు భక్తులకు ఆహ్వానం.**

భక్తిశ్రద్ధల నిధిగా పేరుగాంచిన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరగబోయే శ్రీరామనవమి పండుగకు దీపారాధన, ప్రత్యేక పూజలు, విశేష ఆకర్షణగా నిలుస్తాయి అని భక్తులు భారీగా తరలి రావాలని ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్రుడు తెలిపారు.

## చూసిన కనులదే భాగ్యం..

# తూలగిరి శ్రీ సీతారాముల ప్రాణ ప్రతిష్ఠ వేడుక





### -చిన జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రతిష్ట మహోత్సవం
### --ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు వరుపుల సత్యప్రభ,జ్యోతుల నెహ్రూ
### --10 వేల మందికి పైగా అన్నదానం

**కాకినాడ జిల్లా మార్చి 25( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** : ప్రత్తిపాడులో జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్రగిరి కొండపై నూతనంగా నిర్మించిన తూలగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శ్రీ సీతారాముల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సీతానగరం ఆశ్రమాధిపతి త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా విగ్రహా ప్రతిష్ట మహోత్సవం చేపట్టారు. అలాగే ఉప ఆలయాలు,ధ్వజ స్థంభ ప్రతిష్ట,ఆలయ శిఖర కలశ ప్రతిష్ట భక్త జనం మధ్య కన్నుల పండుగగా జరిగాయి.సీతారామచంద్ర స్వామి దర్శనార్ధం భక్తులు ఆలయానికి పోటెత్తారు.శ్రీరామ సంకీర్తనతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.ఆలయ ప్రాంగణంలో త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి చెప్పిన ప్రవచనాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు.ఈ ప్రతిష్ట మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.ఆలయానికి దర్శనానికి వచ్చిన సుమారు 10 వేల మందికి పైగా భక్తులకు కమిటీ సభ్యులు భారీ అన్న ప్రసాద వితరణ చేశారు.పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావడంతో నరేంద్ర గిరి ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో మారుమోగింది.

# వైద్య సేవల్లో ఆధునిక టెక్నాలజీ విప్లవం




**శిరివెళ్ళ మార్చి 25 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆరుగాలం కష్టపడి ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేస్తూ వ్యవసాయంలో స్థిరపడిన మాలపాటి వెంకటేశ్వరరావు కుమారుడు మరియు ప్రముఖ వ్యాపారవేత్త మాలపాటి పుల్లయ్య చౌదరి సోదరుడు అయినటువంటి మాలపాటి సుధాకర్ రావు కి ముంబైలో అరుదైన పురస్కారం లభించింది. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం విస్తరించి వైద్య రంగంలో నూతన టెక్నాలజీ చోటు చేసుకున్న సందర్భంగా నంద్యాలకు చెందిన డాక్టర్ సుధాకర్ డెంటల్ వరల్డ్ క్లినిక్ కు జాతీయ స్థాయి గౌరవం లభించింది. శిరివెళ్ల మండలం గుంపురమాను దీన్నే గ్రామానికి చెందిన మాలపాటి వెంకటేశ్వర రావు కుమారుడు మాలపాటి సుధాకర్ రావు ఈ అరుదైన ఘనత సాధించడం పట్ల ఆయన సోదరుడు ప్రముఖ వ్యాపారవేత్త మాలపాటి పుల్లయ్య చౌదరి సోదరుని ప్రతిభను కొనియాడారు. ముంబై లో జరిగిన స్వామ్డెంట్ ఎక్సలెన్స్ ఇన్ డెంటిస్ట్రీ అవార్డ్స్ (2026 ఆస్కార్ ఆఫ్ డెంటిస్ట్రీ ) లో ఈ క్లినిక్ ప్రతిష్టాత్మక అవార్డు అందుకుంది.గత 16 సంవత్సరాలుగా నంద్యాల ప్రకాశం కర్నూలు జిల్లాలో మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ఈ క్లినిక్, నంద్యాలలో డెంటల్ సేవలకు ప్రజల నుండి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది.ఈ క్లినిక్ అధినేత డాక్టర్ మాలపాటి సుధాకర్ రావు మరియు కొడాలి శ్రీ సుప్రజ మాలపాటి గారు మరియు డాక్టర్ పుట్ట గోపి డాక్టర్ కిరణ్ మై సేవలకు జాతీయ స్థాయి అవార్డు అందుకోవడం పట్ల పుల్లయ్య చౌదరి గారు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డెంటల్ వరల్డ్ లో అత్యాధునిక టెక్నాలజీతో వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చినందుకు పుల్లయ్య చౌదరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అత్యుత్తమ సేవలు కొనసాగిస్తూ మరింత పేరు ప్రఖ్యాతలతో పాటు జాతీయస్థాయి అవార్డులు అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్ట ర్ సుధాకర్ డెంటల్ వరల్డ్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులకు వైద్య సిబ్బందికి మరియు అక్కడ వైద్య సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి పుల్లయ్య చౌదరి మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

# రైతన్న మీకోసం వారోత్సవాలు..

### రూ.55 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ, జిల్లా అధ్యక్షులు.





**నందవరం మార్చ్ 25(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని చిన్నకొత్తిలి గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం వారోత్సవాలు డోర్ టు డోర్ కార్యక్రమం లో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ తో కలిసి ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.మొదటగా ఎమ్మెల్యే గ్రామంలో రూ.55 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద ఈ సంవత్సరానికి రైతులకు వ్యవసాయ అవసరాల కోసం ప్రభుత్వం రూ.20,000 ఆర్థిక సహాయం విడుదల చేసిన విషయాన్ని గ్రామ ప్రజలకు వివరించి, రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ, స్వర్గీయ శ్రీ బివి మోహన్ రెడ్డి తనయుడు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి తో కలిసి చిన్నకొత్తిలి గ్రామంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నదని పేర్కొన్నారు. తాను టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షురాలిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి తాగునీటి సరఫరా, కొత్త రోడ్లు, కాలువలు, పారిశుధ్యం, ప్రజా సమస్యలు మరియు ఇతర ప్రభుత్వ పథకాల అమలుపై సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ మండల కన్వీనర్ కాసిం వలి, మాజీ మార్కెట్ చైర్మన్ దేశాయి మాధవరావు, పూలచింత బండే గురుస్వామి, ధర్మపురం గోపాల్, మాచవరం యువ నాయకులు బడే షావలి, సత్య రెడ్డి, పరుశురాం రెడ్డి,మండల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, అధికారులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరామగిరిలో వైభవంగా శ్రీసీతారాములకళ్యాణ ఏర్పాట్లు!..

### పనులను పర్యవేక్షించిన అధికారులు,ప్రజా ప్రతినిధులు!..



**వి.ఆర్.పురం,మార్చి25(ప్రజాజ్యోతి)**ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీరామగిరిలోఈనెల 27 శుక్రవారం జరగనున్న శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు వేగవంతమయ్యాయి.ఈ వేడుకను అత్యంతవైభవంగా నిర్వహించేందుకు,శ్రీరామగిరి దేవాలయకమిటీ సభ్యులు, ప్రభుత్వఅధిక ారులు మరియు స్థానిక నాయకులుస మన్వయంతో కసరత్తుచేస్తున్నారు.

?బుధవారం ఆలయప్రాంగణాన్ని సందర్శించినబృందం,భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై క్షేత్రస్థాయిలో చర్చించారు.కళ్యాణ వేదికఅలంకరణ,భక్తులకోసం చలువపందిళ్లు,తాగునీరు మరియు క్యూ లైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు.

**ప్రధానాంశాలు:**

క్షేత్రస్థాయి పరిశీలన ఆలయ కమిటీ సభ్యులు మరియు అధికారులు కలిసి పనుల పురోగతిని సమీక్షించారు.

సౌకర్యాల కల్పన ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బందులుకలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**సమన్వయం:** ఉత్సవం ప్రశాంతంగా,భక్తిశ్రద్ధలతో జరిగేలా చూడాలనికమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.?ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు,స్థానిక ప్రభుత్వ అధికారులు మరియు ప్రముఖ రాజకీయనాయకులు పాల్గొని తమ సూచనలను అందించారు. స్వామివారి కళ్యాణాన్ని వీక్షించేందుకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశంఉండటంతో, అందుకుతగ్గట్టుగా!కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

# మై టిడిపి యాప్ పై మరియు సోషల్ మీడియా వినియోగంపైఅవగాహన

**గుంతకల్లు మార్చి 25 (ప్రజా జ్యోతి)):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి మంగళ వారం గుంతకల్లు పట్టణం లోని 33 వార్డుల కౌన్సిలర్లు, ఇన్చార్జిలకు మై టిడిపి యాప్ పై అవగాహన మరియు సోషల్ మీడియా వినియో గంపై విస్తృత స్థాయి సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. వారి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పని చేయాలని సూచించారు. మై టిడిపి యాప్ ద్వారా ప్రభుత్వ పథకాల సమాచారం, పార్టీ కార్యక్రమాలు ప్రజలకు సులభంగా చేరవేయవచ్చని, సోషల్ మీడియా వేదికలను సద్వినియోగం చేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డు స్థాయిలో కార్యకర్తలు చురుకు గా పాల్గొని ఈ సమాచారాన్ని ప్రజల వరకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశం లో పలు సూచనలు, మార్గద ర్శకాలు తెలియజేసి, పార్టీ అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు



ముక్కన్న గారి గుణశేఖర్ మరియు 33 వార్డుల సంబంధించిన కౌన్సిలర్లు మరియు ఇన్చార్జి లు పాల్గొన్నారు.

# టీవీ5 హిందూ ధర్మ పంచాంగాన్ని ఆవిష్కరించిన.. తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సభ్యులు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ..



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 25:** యుగాలు తరాలు మారినా ప్రపంచానికి హిందూ ధర్మమే దిక్సూచిగా నిలుస్తుందని జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆధునిక కాలంలో టెక్నాలజీ ఎంత ప్రభావితం చేసినా సృష్టికి అసలు మూలం హిందూ ధర్మమేనని పేర్కొన్నారు ఉగాదిని పురస్కరించుకుని బుధవారం గోకవరం గ్రామ దేవతగా ప్రసిద్ధి చెందిన శ్రీ మాతృశ్రీ గుబ్బలమ్మ అమ్మవారి ఆలయ సన్నిధిలో టీవీ5 హిందూ ధర్మ పంచాంగాన్ని తన చేతులు మీదుగా ఆవిష్కరించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ: టీవీ5, హిందూ ధర్మం ఛానల్లు హిందూమత ప్రచారంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ, ధర్మం పరిరక్షణ కోసం మరి ఎంతో కట్టుబడి పనిచేయడాన్ని తాను ఎంతగానో అభినందిస్తున్నానన్నారు ముఖ్యంగా టీవీ5 ఛానల్ అధినేత బి.ఆర్ నాయుడు నేతృత్వంలో దినదిన అభివృద్ధి చెందుతూ, ప్రపంచానికి వాస్తవాలను వెలికి తీయడంతో పాటు ,హిందూ ధర్మ ప్రచారంలో ఈ సమాజానికి టీవీ5 ఛానల్ చేస్తున్న సేవలు ఎనలేనిదని కొనియాడారు హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా ప్రత్యేకించి పరాభవ నామ సంవత్సర 2026-28 ఉగాది పంచాంగాన్ని ముద్రించడం శుభదాయకమిని బ్రాహ్మణులు చెబితే తప్ప ముహూర్తాలు తెలియని వారికిపంచాంగం అర్థమయ్యే విధంగా మాసాల వారీగా ప్రచురించడం జరుగుతుందన్నారు..ఈ సందర్భంగా టీవీ5,హిందూ ధర్మం ఛానల్ యాజమాన్యానికి సిబ్బందికి రిపోర్టర్లకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేశారు..

# బేతపూడిలో శ్రీ సీతారామ స్వామి ఆలయ ప్రతిష్టాపన పాల్గొన్న ఎమ్మెల్యే



**బాపట్ల మార్చి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల మండలం బేతపూడి గ్రామ ంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ స్వామి ఆలయం ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఆలయ ప్రతిష్టాపన మహోత్సవం భక్తి వాతావరణంలో వైభవంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణం గ్రామాభివృద్ధికి, ఆధ్యాత్మిక వాతావరణానికి తోడ్పడుతుందని ఆయన పేర్కొ న్నారు .కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకు లు, కార్యకర్తలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# బాల్య వివాహాలు అరికట్టి,బాలికల విద్యను ప్రోత్సహించండి

## – చాపాడు సిడిపిఓ ముంతాజ్ బేగం

### కౌమార దశలో గర్భాధారణ పై అవగాహన




**దువ్వూరు,మార్చి 25 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలంలోని కోదండరామస్వామి దేవాలయంలో చాపాడు సిడిపిఓ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో కౌమార దశలోని గర్భధారణ కారణాలు మరియు దుష్ప్రభావాలు అనే అంశంపై అంగన్వాడీ కార్యకర్తలు మరియు సహాయకులకు, తల్లులకు బుధవారం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ సుబ్బారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు జరగకుండా ఉన్నప్పుడే కౌమారదశ గర్భధారణ ఆపగలము అని చెప్పారు.అలాగే ఎంపీహెచ్ఓ రాజగోపాల్ మాట్లాడుతూ చిన్న వయస్సులో గర్భం దాల్చడం వలన తల్లి, శిశువు ఇద్దరికీ ప్రాణాపాయం కలగడమే కాకుండా పోషకాహార లోపం మరియు విద్యకు దూరం కావడం పరిణామాలు ఉంటాయి అని వివరించారు. కౌమార దశలో గర్భాధారణ వలన తీవ్రమైన రక్తహీనత, అధిక రక్తపోటు,అకాల ప్రసవం,(శిశువు గడువు కంటే ముందుగా పుట్టడం, తక్కువ బరువుతో పుట్టడం), మానసిక సమస్యలు రావడం వలన తల్లి బిడ్డ పై ప్రభావం చూపుతాయి.బాల్య వివాహాలు అరికట్టడం, బాలికల విద్యా ప్రోత్సహించడం తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని సిడిపిఓ ముంతాజ్ బేగం వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు బి. వరలక్ష్మి,జి. సౌజన్య,జి.కళావతి, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, తల్లులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా బస్సు ప్రమాద బాధితురాలికి రూ.10 లక్షల చెక్కు అందజేత




**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 25 :**జగ్గంపేట ఆర్టీసీ బస్టాండ్ నందు జరిగిన బస్సు ప్రమాదంలో కాలు పోగొట్టుకున్న గోకవరం వాస్తవ్యురాలు రేవాడ రాజేశ్వరికి 10 లక్షల రూపాయలు చెక్కు అందించిన జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ. బుధవారం నాడు రాజేశ్వరి స్వగృహమునందు సోలా ఇన్సూరెన్స్ కంపెనీ, ఇండియన్ బ్యాంక్ మేనేజర్, డ్వాక్రా సంఘాల సమక్షంలో చెక్కును అందించడం జరిగింది. గతంలో రాజేశ్వర్ కి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగింది. అదేవిధంగా అవిటితనానికి గురైన రాజేశ్వర్ కి కృత్రిమ కాలు ఏర్పాటుకు పూర్తి సహాయ సహకార అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, కూటమి నాయకులు,బ్యాక్ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బి సూర్య అనుదీప్ కుమార్,ఇన్సూరెన్స్ ఆఫీసర్ బి లోకేశ్వర్ రెడ్డి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు అల్లాడ అరుణకుమారి,ఏపీఎం జయంత్ రాజు,సిసి కనకదుర్గ వివో ఏలు కనక రత్నకుమారి భాగ్యలక్ష్మి, మాధురి, సరోజినీ, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

# ముక్కబావిపల్లె గ్రామంలో సంతాన సుబ్రహ్మణ్య స్వామి ప్రతిష్ఠ మహోత్సవం పూర్తి



**మార్చి 25 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం :** మైలవరం మండలంలోని ముక్కబా విపల్లె గ్రామంలో సంతాన సుబ్రహ్మణ్య స్వామి ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా పూర్తయ్యింది. వేద పండితుల మంత్రో చ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఆలయం పుష్పాలతో అద్భుతంగా అలంకరించబడింది. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

## 25 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం,బొలెరో వాహనం సీజ్



**దువ్వూరు,మార్చి 25 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బుధవారం దువ్వూరు పోలీసులు పట్టుకున్నారు. రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఇరువురిపై కేసు నమోదు చేసి,బొలెరో వాహనాన్ని దువ్వూరు పోలీసులు సీజ్ చేశారు.వివరాల్లోకెళ్తే మండలంలోని జొన్నవరం మెట్ట వద్దనున్న జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న 25 బస్తాల రేషన్ బియ్యంతో పాటు,బియ్యం తరలిస్తున్న బొలెరో వాహనం నెంబర్ ఏపీ04ఔ6201 గల వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు.రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడిన కొండా శేఖర్ వాహన డ్రైవర్ కేశవ నాయుడులపై కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యంను రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు తెలిపారు.మండలంలో ఎక్కడైనా ఎవరైనా రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# పండుగ వాతావరణంలా గ్లోబల్ పబ్లిక్ స్కూల్ రెండవ వార్షికోత్సవ వేడుకలు





## – అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**లక్కిరెడ్డిపల్లి మార్చి 25 ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని గ్లోబల్ పబ్లిక్ స్కూల్ లో ఆనందోత్సవ్ పేరిట జరిగిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాలు పాఠశాల కరస్పాండెంట్ దాక్షాయని ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణమంతా రంగవల్లికలు, జెండాలు కట్టడంతో పాఠశాలను ప్రత్యేకంగా అలంకరించడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ భరత్ కమల్, సీఐ కృష్ణంరాజు నాయక్, ఎస్సై గోల్కొండ శోభ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జడ్జి భరత్ కమల్ జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని, అన్ని రంగాలలో రాణించాలని, విద్యార్థి దశ నుండి సామాజిక స్పృహ లక్ష్యాలను అలవర్చుకోవాలని, ఇతరులకు సహాయపడే గుణమును పెంపొందించుకోవాలని తెలిపారు.విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివినప్పుడే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ దాక్షాయని మాట్లాడుతూ పాఠశాల ప్రారంభించిన రెండో ఏడాదే ఆశించిన స్థాయి కంటే ఎక్కువ అడ్మిషన్లు రావటం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఇది తమ విద్యా సంస్థపై తల్లిదండ్రులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని, వచ్చే ఏడాది విద్యార్థులకు మరింత మెరుగైన వసతులను కల్పిస్తామని, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని అన్నారు. అనంతరం చదువులో మంచి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలను ముఖ్య అతిథులు అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తి పాటలకు ప్రత్యేకంగా డ్రస్సులతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చాలా చక్కగా వీక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 30న జాబ్ మేళా కార్యక్రమం



**ఆళ్లగడ్డ మార్చి 25 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తరుపున ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు మరియు టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ ఆళ్లగడ్డలోని అనంత డిగ్రీ కాలేజ్ నందు 10 కంపెనీలతో 635 జాబ్స్ తో జాబ్ మేళా నిర్వహించనున్నారు. కావున ఆళ్లగడ్డ తాలూకా నిరుద్యోగ యువతీ యువకులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేశారు.

# ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సమ్మె విరమించిన ఎల్పీజీ కార్మికులు.

సమస్యలు పరిష్కారం కాకపోయినా సమ్మె విరమించిన కార్మికులు.



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 25:** సమ్మె విరమణ, గోకవరం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఎల్పీజీ యూనియన్ సమ్మె విరమించుకోవడం జరిగిందని యూనియన్ అధ్యక్షులు తెలిపారు. వీరలంక పల్లి లో ఉన్న రాజమండ్రి ఎల్పీజీ ప్లాంట్ కాంటాక్ట్ వర్కర్స్ తమ సమస్యలు పరిష్కరించమని నోటీసు ఇవ్వడం విషయం మనకు తెలిసిందే, కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రజలు గ్యాస్ కోసం పడుతున్నటువంటి ఇబ్బందుల్ని గురించి ఆలోచించి మేనేజ్మెంట్ తమ సమస్యలను పరిష్కరించకపోయినా, అధికారుల ఆదేశాల మేరకు స్టేట్ యూనియన్ లీడర్స్ సలహాలు మేరకు సమ్మను విరమించుకుంటున్నామని, రాజమండ్రి ప్లాంట్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మీడియాకి తెలియపరిచారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేస్తున్న భూమా జగత్



**ఆళ్లగడ్డ మార్చి 25 ప్రజా జ్యోతి న్యూస్ :** సీఎం సహాయక నిధి కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సీఎం నారా చంద్రబాబునాయుడు మంజూరు చేయడం జరిగింది.ఆళ్లగడ్డ తాలూకా బాధిత 53 మంది కుటుంబాలకు 32,08,305/- వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి బాధితులకు అందజేయడం జరిగింది.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డికి సీఎం నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# సీతారామ స్వామి మహోత్సవంలో కుటుంబ సమేతంగా కోన రఘుపతి



**బాపట్ల మార్చి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** బాపట్ల జిల్లా బేతపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ప్రతిష్ట మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణం, బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ ఉపసభాపతి, వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు.ఈ వేడుకలకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

# ఘనంగా ఏటూరి రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు.

**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ మార్చి 25:** చింతకొమ్మదిన్నె మండలంలోని పెద్దముసలరెడ్డిపల్లి గ్రామంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు ఏటూరి రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నివాసం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఇందిరా నగర్, నాయునివారి పల్లె, కొన్నేపల్లె గ్రామాల్లో కూడా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని రామచంద్రారెడ్డి కి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు.అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

# శాసన మండలి విపక్ష నేత బొత్సకు పరామర్శ

– పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) దుంపల రామారావు

**విజయనగరం , ప్రజాజ్యోతి న్యూస్ :** శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణని విజయనగరంలో ఆయన స్వగృహం వద్ద బుధవారం నాడు వైకాపా రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) , కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు పరామర్శించారు. ఈ మధ్య కాలంలో అస్వస్థతకు గురై ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్న బొత్స యోగక్షేమాలను రామారావు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడి ప్రజా సేవలో తిరిగి చురుకుగా పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో పదవుల కంటే ఆత్మీయ అనుబంధాలే మిన్న అని ఈయన పరామర్శ నిరూపించింది. ఈ కార్యక్రమంలో చింతాడ



సూర్యనారాయణ,సనపల నారాయణరావు,పైడి త్రిమూర్తులు, ,పైడి రామక్రిష్ణ రావు, సీపాన వెంకట రమణ, గురుగుబెల్లి వాసు,గురుబెల్లి లక్ష్మణ రావు,బాడాన కృష్ణ, పైడి లోకనాధం, తీర్లంగి కృష్ణ మోహన్, యర్లంకి ధర్మారావు, పొన్నాడ సత్యం, బాడాన ఈశ్వర రావు,కూన రాజారావు, బొడ్డేపల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పట్టు పరిశ్రమ వర్కర్స్ పెండింగ్ లో ఉన్న బకాయి 2 కోట్లు రూపాయలు తక్షణమే చెల్లించాలి

ఇబ్బంది పడుతున్న పట్టు పరిశ్రమ కార్మికులు పట్టించుకోని అధికారులు

ఐటీడీఏ గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేత

**కూనవరం మార్చి 25 ప్రజా జ్యోతి :** కూనవరం మండలంలో అనేక సంవత్సరాలుగా గిరిజనులకు ఉపాధి కల్పించడం కోసం ఐటిడిఎ ద్వారా పట్టు పరిశ్రమ ఏర్పాటు చేసి పట్టు పారిశ్రమ ద్వారా ఉపాధి కల్పిస్తూ జీవనం సాగించటానికి ఐటీడీఏ సహకారంతో ఉపాధి కల్పించింది. వీరికి గత మూడు సంవత్సరాల నుండి పట్టు పరిశ్రమ పనులుచేస్తున్న సందర్భంలో వారికి రావాల్సిన బకాయిలు చెల్లించకుండా ఉండడంతో వారికి తీవ్ర ఇబ్బందులకు గురవుతూ అనేక విధాలుగా ఆర్థికంగా వారు వడ్డీలకి డబ్బులు తెచ్చి మరి ఈ పట్టు పారిశ్రమని అభివృద్ధి చేసే సందర్భంలో ఐటిడిఎ ద్వారా వచ్చేటటువంటి డబ్బులు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతూ వడ్డీ వ్యాపారస్తులు వారిని అనేక విధాలుగా ఇబ్బందులు గురిచేస్తున్న సందర్భంలో ఈరోజు ఐటిడిఎ గ్రీవెన్స్ ద్వారా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే



వారి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కొక్కెర పాటి రవీంద్ర,మొరక కన్నమ్మ,అపక మాధవి,మొరక పాపమ్మ, కొవ్వాసి కృష్ణవేణి, గొర్రె కాంతమ్మ, ముచ్చికబాయమ్మ బేతి లక్ష్మి,వేటి. లచ్చయ్య,వల్ల మక్కా రెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రేపాక--గండి కొత్తగూడెం గ్రామాలకు బీటీ రోడ్డు మంజూరు చేయాలి

ఐటిడిఎ కార్యాలయం ఎదుట గిరిజనుల ధర్నా




**కూనవరం, మార్చి 25 (ప్రజాజ్యోతి):** మండలంలోని రేపాక కాలనీ ఆర్అండ్బీ రోడ్డు నుండి గండి కొత్తగూడెం, నల్లమామిడి గోండి గ్రామాల వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ గిరిజనులు చింతూరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఐటిడిఎ ఏపీఓ రామతులసికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, సీసం సురేష్ మాట్లాడుతూ గండి కొత్తగూడెం, నల్లమామిడి గోండి గ్రామాల రోడ్డు సమస్యపై ఎన్నోసార్లు ప్రభుత్వ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల పట్ల ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ఇదేనా అని ప్రశ్నించారు. జిల్లాలు, అధికారులు మారినా గ్రామాల రోడ్డు సమస్య మాత్రం అలాగే ఉందని విమర్శించారు. ప్రతిసారి దర్బార్‌లో వినతిపత్రాలు ఇచ్చినా "పై అధికారులకు పంపించాము, అంచనాలు సిద్ధం చేశాము, నిధులు వచ్చిన వెంటనే పనులు చేపడతాము" అనే సమాధానమే వస్తోందని పేర్కొన్నారు. గ్రామస్తులు అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతూ మండల కేంద్రం, ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. తక్షణమే రేపాక కాలనీ ఆర్అండ్బీ రోడ్డు నుండి గండి కొత్తగూడెం, నల్లమామిడి గోండి గ్రామాల వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని, లేకపోతే మరోసారి ఐటిడిఎ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య, సర్పంచ్ మడకం నాగమణి, మండల కమిటీ సభ్యులు తెల్లం తమ్మయ్య, సీఐటీయూ నాయకుడు లక్ష్మణ్, గ్రామస్తులు యు. కన్నయ్య, తొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ యూత్ వింగ్ నాయకులు అసత్యాలు మాట్లాడ్డం మానుకోవాలి

టిడిపి నాయకులు




**గుంతకల్లు మార్చి 25 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు వైసిపి నాయకులు జాబ్ క్యాలెండర్ గురించి మాట్లాడటం చాలా సిగ్గుచేటు అని తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు రమణ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంపు కార్యాల యంలో తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు రమణ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు రమణ మాట్లాడు తూ వైసిపి నాయకులు కల్లిబిల్లి మాటలు మాట్లాడ టం వైసిపికే చెల్లుబాటని అన్నారు. మా లోకేష్ యువ గళం పాదయాత్రలో ఎవరెవరి కి ఏం కావాలో తెలుసుకొని విడతల వారిగా 20 నెలలోనే చేసుకుంటూ వచ్చాడనీ ఇప్పుడు జాబ్ క్యాలెండర్ను నిరుద్యోగుల కోసం విడుదల చేస్తే నిరుద్యోగులు చాలా సంతోషపడ్డారని అన్నారు. కానీ నిన్న వైసీపీ యూత్ వింగ్ నాయకులు జాబ్ క్యాలెండర్ గురించి దిగజారుడు తనంతో మాట్లాడటం వారికే చెల్లుబా టని ఆయన అన్నారు. మీ జగన్ ఐదు సంవత్సరాలలో నిరుద్యో గులకు ఉద్యోగాలు ఇస్తానని మాట ఇచ్చి మోస పూరిత వల్లనే ఓడిపోయాడని ఆ విషయం తెలుసుకోని మాట్లాడాలని అన్నారు. మా కూటమి ప్రభుత్వం 20 నెలల్లో నే ఒక్కొక్క పథకాన్ని విడుద ల చేయడం జరిగిందని అన్నారు. ఆ పథకాలను చూసి మీరు ఓర్లేకపోతు న్నారని అన్నారు. మీకి సవాలు విసురుతున్నాం 16 లక్షలు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మా సీఎం చంద్రబాబు నాయుడుకు ఐటీ మంత్రులు లోకేష్ గా చెందుతుందని ఉద్ఘాటించారు. ఇవేకాక ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటు రంగ సంస్థల్లో రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్న దినీ అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి పార్లమెంట్ సభ్యులు, ఖాజా, జయచంద్ర, 4వ వార్డు ఇన్చార్జి రవికుమా ర్, చికెన్ జగన్, ముస్లిం మైనార్టీ నాయకులు సద్దాం, సురేంద్ర, ఎస్సీ సెల్ పట్టణ ప్రెసిడెంట్, వీరేష్, టిటిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు విద్యా, వైద్యం అందించడంలో అధికారులు చురుకుగా ఉండాలి

## ఎంపీపీ హరిబాబు

**బాపట్ల మార్చి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మెరుగైన విద్యా, వైద్య సౌకర్యాలు అందించేందుకు అధికారులు సమగ్రంగా కృషి చేయాలని బాపట్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు చిన్న పోతుల హరిబాబు పేర్కొన్నారు.బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు.పాఠశాల విద్యార్థులు విద్యలో రాణించడంతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు, మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో పేదలు మౌలిక సదుపాయాల లేమితో ఇబ్బందులు పడుతున్నారని, వారి అవసరాలను తీర్చడంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపిడివో బి. బాబురావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడమే కాకుండా మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సేవలు అందించడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు



సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే ఏకీకృత కుటుంబ సర్వే విజయవంతానికి అందరూ కృషి చేయాలన్నారు.ఈ సర్వసభ్య సమావేశంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు కుర్రా రమాదేవి, షేక్ అప్సర, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పశువైద్యుల నిర్లక్ష్యంతో ఆవు మృతి.

## సుమారు 70,000 వేల రూపాయలు నష్టం

## – తీవ్ర దుఃఖంలో కుటుంబ సభ్యులు..




**కంబదూరు మార్చి 25(ప్రజా జ్యోతి) న్యూస్ :** కంబదూరు మండల కేంద్రం లోని పశు వైద్యశాలలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ సీమ ఆవు మృతి చెందిన ఘటన తీవ్ర ఆగ్రహానికి దారితీసింది.కొత్తపల్లి గ్రామానికి చెందిన ముత్యాలప్ప అనే వ్యక్తికి చెందిన సీమ ఆవు సుమారు 70,000 వేల రూపాయల విలువైన ఆవు అనారోగ్యానికి గురికాగా,సమయానికి వైద్య సేవలు అందక మృతి చెందింది అని తెలిపారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఆవు అస్వస్థకు గురైన వెంటనే సంబంధిత పశువైద్యాధికారుల సమాచారం ఇచ్చినప్పటికీ,వారు విధులకు హాజరు కాకపోవడంతో పాటు స్పందించలేదని ఆరోపించారు.పలుమార్లు సంప్రదించిన ఎలాంటి స్పందన రాకపోవడంతో చివరకు ఆవు ప్రాణాలు కోల్పోయిందని వాపోయారు.రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే ముత్యాలప్ప కుటుంబానికి ఆవు ప్రదాన ఆదాయం ఉండగా,దాని మృతి వారికి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టింది.ఈ ఘటనపై గ్రామస్తులు కూడా ఆగ్రహం వ్యక్తం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ స్పందించి బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.అదే విధంగా పశువైద్య శాల సిబ్బంది పశువులకు సంబంధించిన వ్యాధుల నిర్ధారణకు మరియు ఔశదాల పంపిణీ, వ్యాక్సినేషన్ వంటివి రైతులకు పంపిణీ చేయడంలో కృషి చేయాలే తప్పా ఇలా నిర్లక్ష్యం చేస్తే సహించబోమని స్థానిక ప్రజలు, రైతుకు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు.ఇటువంటి వాటిపై ప్రభుత్వ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# జగ్గవరం గ్రామంలో నూతన సచివాలయం ప్రారంభం

## గ్రామ సభ నిర్వహణ





**కూనవరం, మార్చి 25 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం జగ్గవరం గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనంతరం గ్రామ సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ కారం పార్వతి హాజరై సచివాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి సచివాలయం కీలకంగా పనిచేస్తుందని, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.గ్రామ సభలో జడ్పిటిసి గుజ్జ విజయ బాబు, బిజెపి నాయకులు నోముల రామారావు, టిడిపి నాయకులు బోడా వెంకటేశ్వర్లు పాల్గొని గ్రామ అభివృద్ధి, సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు

## పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల దేవి

**.రామాపురం, మార్చి 25 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందుటకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాఠశాలలో ఎం.పి.సి,బై.పి.సి , ఎం.ఈ.సి , మరియు సి.ఈ.సిగ్రూపులలో ఉచితంగా ప్రవేశం కల్పించబడుతుందని, బోధన పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సంబంధిత జిల్లాల్లోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే ఈ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని, 10వ తరగతి



మార్కుల మెరిట్ మరియు రిజర్వేషన్ నిబంధనల ఆధారంగానే సీట్ల కేటాయింపు జరుగుతుందని స్పష్టం చేశారు.ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 18, 2026 నుండి ఏప్రిల్ 30, 2026 వరకు http://apms.apcfss.in లేదా http://cse.ap.gov.in వెబ్సైట్ల ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు రుసుముగా ఓ.సి (రాజ), బి.సి (దీజ) మరియు ఈ.డబ్ల్యూ.ఎస్ (జుబొ) అభ్యర్థులు రూ. 200/-లు, ఎస్.సి (ఎస్.సి) మరియు ఎస్.టి (ఎస్టీ) అభ్యర్థులు రూ. 150/-లు నెట్ బ్యాంకింగ్ లేదా డెబిట్/క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించాల్సి ఉంటుంది. రుసుము చెల్లించిన తర్వాత వచ్చే జనరల్ నెంబర్ ఆధారంగా అప్లికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఇతర వివరాలకు పాఠశాల ప్రిన్సిపాల్ను లేదా జిల్లా విద్యాశాఖాధికారిని సంప్రదించాలని కోరడమైనది.

# కొవ్వూరు ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన కాకర ఆనందరావు

**తాళ్లపూడి, మార్చి25,ప్రజాజ్యోతి న్యూస్**




కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గా కాకర ఆనందరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నియమితులైన ఆయన ఇదే పదవిలో తొలి నియామకం పొందడం విశేషం. గోపాలపట్నంకు చెందిన ఆనందరావు బి.కాం, ఎం.ఏ., పీహెచ్డీ లో విద్యార్హతలు కలిగి గతంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) అమరావతిలో ఎస్డీసీగా విధులు నిర్వహించారు.నూతన ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టినఆనందరావుకు అధికారులు, కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు

## గద్దర్ అవార్డ్సలో స్కాం...!

### రెండు కోట్లకు టెండర్... నాలుగు కోట్ల ఖర్చు...

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గద్దర్ అవార్డుల కార్యక్రమంలో కుంభకోణం జరిగిందా.. కోట్ల రూపాయలు దారి మళ్లాయా? ఇందులో ఇష్టారాజ్యంగా వ్యవహరించారా.. ముందుగా అనుకున్న దానికంటే.. ఎక్కువ ఖర్చు పెట్టారా.. ఇందులో ఎవరి పాత్ర ఎంత.. ఇప్పుడు ఇవే విషయాలను బయటపెట్టారు గులాబీ పార్టీ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్.గద్దర్ అవార్డుల పేరుతో తెలంగాణ ప్రభుత్వం అడ్డగోలుగా ఖర్చు చేసిందని శ్రవణ్ ఆరోపించారు. తెలంగాణ సంస్కృతిని గాలికి వదిలేసిందని మండిపడ్డారు. జ్యూరి సభ్యులను.. సినీ పెద్దలను అవమానించారని విమర్శించారు.. విచ్చలవిడిగా ఖర్చుపెట్టిన వ్యవహారంపై ప్రభుత్వం నోరు విప్పాలని.. ఎఫ్ డీ సీ చైర్మన్.. సంబంధిత మంత్రిపై చర్యలు తీసుకోవాలని శ్రవణ్ డిమాండ్ చేశారు. ఈనెల 19న హైటెక్స్ లో తెలంగాణ ప్రభుత్వం గద్దర్ ఫిలిం అవార్డులను అందజేత కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతను విజ్ క్రాఫ్ట్ అనే ముంబైకి చెందిన కంపెనీకి అప్పగించింది. అయితే అందులో ఉన్న లెక్కలకు సంబంధిం చిన ఓ కాపీ బయటికి వచ్చింది. దీనిని శ్రవణ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అవార్డుల ఫంక్షన్ లో శ్రేయ ఘోషల్ కు 1,65,00,000, దేవిశ్రీప్రసాద్ కు 60,00,000, దేవిశ్రీప్రసాద్ టెక్ రైడర్ కు 20,00,000, నిధి అగర్వాల్ కు 20,00,000, లివ బీనిఎవజీబిజీఎశ్రీవ (బజూవఇతిజీశ్రీ జీఇబి) 10,50,000, ఇశ్రీజీబబతిఇజీశ్రీ జీఇబి 6,50,000, వ్యాఖ్యాతలు సుమ, ప్రదీప్ కు 13 లక్షలు, కొరియోగ్రఫీ చేసిన వారికి 39,20,000, కాస్ట్యూమ్స్ కు ఐదు లక్షలు.. ప్రయాణానికి.. బస, భోజనాల ఖర్చుకు 60 లక్షలు.. రెడ్ కార్పెట్ యాంకర్లకు ఏడు లక్షలు.. హెయిర్.. మేకప్ వేసిన వారికి ఐదు లక్షలు.. మొత్తం ఆర్టిస్టుల ఖర్చు నాలుగు కోట్ల 11 లక్షల 20,000 బిల్లు అయింది.. వేదిక.. లైటింగ్.. ఇతర ఖర్చులకు భారీగా వెచ్చించారని శ్రవణ్ ఆరోపించారు. ఇక ఇదే డాక్యుమెంట్లో టెండర్ కాస్ట్ కాలంలో రెండు కోట్ల 13 లక్షలని ఉందని.. అయితే అసలు బిల్లు మాత్రం నాలుగు కోట్ల 11 లక్షల ఇరవై వేలని.. అనుకున్న దానికంటే రెండు కోట్లు అదనంగా ఖర్చు పెట్టారని శ్రవణ్

## జమ్మికుంటలో జేపీఎల్ సీజన్-3 ప్రారంభం

### యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

**జమ్మికుంట :** జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో జమ్మికుంట ప్రీమియం లీగ్ (జెపీఎల్) సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్ను మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, క్రీడాకారులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఛైర్మన్ ప్రశాంత్ కుమార్ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంచుతాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఏదో ఒక క్రీడలో నైపుణ్యం సాధించాలని, తల్లిదండ్రులకు గౌరవం ఇవ్వాలని సూచించారు.ఇలాంటి టోర్నమెంట్లు స్థానిక ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. అన్ని జట్లు క్రీడాస్ఫూర్తితో పోటీ పడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్ దిడ్డి కోమల, దిడ్డి రాము, మాచెర్ల రాజు, కందాల రాము, శ్రీనివాస్, రాము, క్రీడాభిమానులు, యువత పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో విపత్తు నిర్వహణ శిక్షణ శిబిరం

**కరీంనగర్:** తొమ్మిదవ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో కొత్తపల్లి అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన యువ ఆపద మిత్ర పథకం శిక్షణ శిబిరంలో భాగంగా విపత్తు నిర్వహణపై అవగాహన కార్యక్రమం జరిగింది.విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ ఏ.కే. జయంత పాల్గొని కెడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. విపత్తు నిర్వహణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని, అప్రమత్తతతోనే ప్రాణనష్టం, ఆస్తినష్టం తగ్గించవచ్చని తెలిపారు.విపత్తులు ఎప్పుడు, ఎక్కడ సంభవించినా తక్షణ స్పందనతో సహాయక చర్యలు చేపట్టాలని, అవసరమైన వనరులను సమకూర్చి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ఈ అంశంపై అవగాహన కలిగిన వారు ఇతరులకు తెలియజేస్తూ సమాజంలో చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు.కెడెట్లకు ప్రాయోగికంగా శిక్షణ ఇచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు నిర్వహించారు. విపత్తు సమయంలో చేపట్టాల్సిన చర్యలను ప్రత్యక్షంగా చూపిస్తూ అవగాహన కల్పించారు. కెడెట్లు ప్రదర్శించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.జిల్లా అగ్నిమాపక అధికారి రాజ్‌కుమార్, ఏఎస్ఐ మహేందర్, డీవీఆర్ ఆపరేటర్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. చివరగా విపత్తు సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని ప్రతిజ్ఞ చేయించారు.

## బీరంగూడలో హైడ్రా కమిషనర్ పర్యటన

**రంగారెడ్డి :** అమీన్పూర్ మండలం బీరంగూడ విలేజ్లోని సర్వే నంబరు 996, 997లో ఉన్న ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి చెందిన లే ఔట్ను ఆక్రమించుకుని కొంతమంది 100 గజాల చొప్పున అమ్మేస్తున్నారని సొసైటీ ప్రతినిధులు చేసిన ఫిర్యాదును హైడ్రా కమిషనర్ బుధవారం పరిశీలించారు. 1982లో వేసిన లే ఔట్లో పలు సంస్థల్లో పని చేసిన ఉద్యోగులు ప్లాట్లు కొనగా.. ఇప్పుడవి అన్యాక్రాంతం అవుతున్నాయని వాపోయారు. 180 ఎకరాలలో దాదాపు 1650 ప్లాట్లతో లే ఔట్ వేసిన ట్టు రికార్డులు చూపించారు. లే ఔట్లలో పార్కులు, రహదారులను కాపాడాలని కోరారు. కొత్తగా ఆక్రమణలు రాకుండా చూడాలని హైడ్రా కమిషనర్ ఆదేశించారు. ఇక్కడ ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేయాలని సూచించారు. ఇప్పటికే యిల్లుకట్టుకుని, కొనుక్కొని ఉన్నవారు ఆందోళన చెందాల్సిన పని లేదని వారికి కమిషనర్ హామీ ఇచ్చారు. తరువాత అమీనపూర్ మండలం బీరంగూడ విలేజ్ లోని శంభుని కుంట అవుట్లెట్లను పరిశీలించారు. శంభుని కుంట వరద మా ప్రాంతాలను ముంచేస్తోందని అక్కడ నివాసితులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు.

# బద్వేలు జడ్పీటిసి చిన్న పోలిరెడ్డి కి బెయిల్ మంజూరు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 25 (ప్రజా జ్యోతి):** గతంలో చిన్నకేశంపల్లె సహకార సంఘ సొసైటీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో 33 లక్షల నిధుల గోల్ మాల్ జరిగినది అంటూ పోలీసులు కేసు నమోదు చేసి మార్చి 9 వ తేదీన అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. 15 రోజుల పాటు రిమాండ్ లో ఉన్న చిన్న పోలిరెడ్డికి బుధవారం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో మధ్యాహ్నం 3 గంటలకు సబ్ జైల్ నుండి విడుదల అవుతారని తెలిసి బద్వేల్ సబ్ జైలు వద్దకు వైసిపి నాయకులు కార్యకర్తలు వారి అభిమానులు భారీగా చేరుకున్నారు. సబ్ జైల్ నుండి విడుదలైన జడ్పిటిసి పోలిరెడ్డి గారికి వైసిపి నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు శాలువా పూలదండలతో సన్మానించి స్వాగతం పలికారు.

# ‘మోడిఫైడ్ ఉడాన్’

ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో బుధవారం సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రాంతీయ అనుసంధాన పథకం - మోడిఫైడ్ ఉడాన్‌ను ప్రారంభించే ప్రతిపాదనకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. 2026-2027 ఆర్థిక సంవత్సరం నుంచి 2035-2036 వరకు పదేళ్ల పాటు రూ.28,840 కోట్ల వ్యయంతో ఈ స్కీంను అమలు చేయాలని సర్కారు నిర్ణయించింది. ఈ స్కీంకు కేంద్ర ప్రభుత్వమే నిధులను సమకూర్చనుంది. కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాల వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, దేశంలో విమాన సర్వీసులు తక్కువగా ఉన్న, పూర్తిగా విమాన సర్వీసులు లేని పలు నగరాల్లో మోడిఫైడ్ ఉడాన్ పథకం ద్వారా విమాన సర్వీసులను అందుబాటులోకి తేనున్నారు. ఇక ఇదే సమయంలో సాధారణ పౌరుల విమాన ప్రయాణ ఛార్జీలను వీలైనంత తక్కువగా ఉంచేందుకు ఈ స్కీం ద్వారా తోడ్పాటును అందించనున్నారు.

ఇమిగ్రేషన్, వీసా, ఫారినర్స్ రిజిస్ట్రేషన్ అండ్ ట్రాకింగ్ స్కీం అమలును మరో ఐదేళ్లు పొడిగించే ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ స్కీం ద్వారా ఇమిగ్రేషన్, వీసా జారీ, భారత్‌లోని విదేశీయుల రిజిస్ట్రేషన్‌లతో ముడిపడిన ప్రక్రియలను అత్యాధునిక టెక్నాలజీతో పరస్పరం అనుసంధానిస్తారు. ఉడాన్ స్కీంను మళ్లీ 2026 ఏప్రిల్ 1 నుంచి 2031 మార్చి 31 వరకు అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం రాబోయే ఐదేళ్లలో రూ.1,800 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

**ఉడాన్ స్కీం అమలును అందుకోసమే పొడిగించాం**

ఉడాన్’ స్కీం అమలు గడువును పొడిగించడం అనేది కేవలం సాంకేతికమైన అప్‌గ్రేడ్ కాదు. వాస్తవానికి అదొక వ్యూహాత్మక మార్పు. భారత పర్యటనకు వచ్చే విదేశీయుల కోసం ప్రపంచ స్థాయి ఇమిగ్రేషన్, వీసా జారీ వ్యవస్థలను అందుబాటులోకి తేవాలనే విజన్ మా ప్రభుత్వానికి ఉంది. ఇటీవలే ఇమిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్ - 2025 ఆమోదం పొందినందున దాని నియమాలు, మార్గదర్శకాల ప్రకారం వెంటనే ×ఎఖీ=ు వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఏర్పడింది. ప్రస్తుత అవసరాలు, వలసల నియంత్రణతో ముడిపడిన భవిష్యత్ సవాళ్లు, దేశంలోని విదేశీయుల నిర్వహణ, అక్రమ వలసల కట్టడి వంటి వాటి కోసం ×ఎఖీ=ు వ్యవస్థ



ఉపయోగపడుతుంది” అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

**టైర్ -2, టైర్ - 3 నగరాల కోసం మోడిఫైడ్ ఉడాన్**

ప్రతిష్ఠాత్మకమైన మోడిఫైడ్ ఉడాన్ స్కీం పేరులోని ఖణాూచీ అంటే ‘ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్’ (దేశపు సామాన్య పౌరుడూ ఎగరాలి) అని అర్థం. ఈ స్కీంనే ఉడాన్ 2.0 అని కూడా పిలుస్తారు. దీని ద్వారా రాబోయే పదేళ్లలో రూ.28,840 కోట్లతో దేశవ్యాప్తంగా ఎంపిక చేసే నగరాల్లో 100 కొత్త ఎయిర్‌పోర్టులను, 200 ఆధునిక హెలిప్యాడ్‌లను నిర్మిస్తారు. ఈ పథకం కోసం టైర్ -2, టైర్ - 3 నగరాలు, కొండ ప్రాంతాలు, మారుమూల నగరాలు, పర్యాటక ప్రదేశాలు, వాణిజ్య ప్రదేశాలకు ఎక్కువ ప్రయారిటీ ఇస్తారు. ఆయా నగరాల నుంచి సామాన్య ప్రజలు వీలైనంత తక్కువ ఛార్జీతో విమాన ప్రయాణం చేసే ఏర్పాట్లు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

**100 కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి రూ.12,159 కోట్లు**

“మా ప్రభుత్వం 2047 వికసిత భారత్ లక్ష్యంతో పనిచేస్తోంది. దేశంలో వాణిజ్యం, టూరిజాన్ని మరింత పెంచే లక్ష్యంతోనే మోడిఫైడ్ ఉడాన్ స్కీంను ప్రకటించాం. ప్రాంతీయ విమానయాన సర్వీసులు పెరిగితే విపత్తు స్పందన సేవలు, అత్యవసర వైద్య సేవలు టైర్ -2, టైర్-3 నగరాలు, కొండ ప్రాంతాల ప్రజలకు ఇంకా చేరువ అవుతాయి. దీనివల్ల ప్రాంతీయ విమాన సర్వీసులకు, విమానయాన సంస్థలకు లబ్ధి చేకూరుతుంది. ప్రస్తుతం వినియోగంలో లేని ఎయిర్ స్ట్రిప్‌లను కూడా ఈ స్కీం ద్వారా తిరిగి వినియోగంలోకి తెస్తాం. 100 కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణ పనుల కోసం రాబోయే 8 ఏళ్లలో రూ.12,159 కోట్లు ఖర్చు చేస్తాం. తద్వారా అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన విమానయాన వ్యవస్థ మన దేశంలోనూ అందుబాటులోకి వస్తుంది. ఎయిర్‌పోర్టుల నిర్మాణంతో పాటు నిర్వహణ, విమాన సర్వీసుల కార్యకలాపాలకూ ఈ స్కీం ద్వారా తోడ్పాటును అందిస్తాం” అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

**విమానయాన సంస్థలకు తొలి మూడేళ్లు ఆర్థికసాయం**

“ప్రాంతీయ విమాన సర్వీసులను నడిపే కంపెనీలకు పెద్దగా లాభాలు రావు. అందుకే వాటికి నిర్వహణ, కార్యకలాపాల విభాగంలో తొలి మూడేళ్ల పాటు ఆర్థికసాయాన్ని అందిస్తాం. ఒక్కో కొత్త ఎయిర్‌పోర్టు పరిధిలో ఒక్కో విమానయాన సంస్థకు ఏటా రూ.3.06 కోట్ల సాయాన్ని అందిస్తాం. ఇక హెలిపోర్టులు, వాటర్ ఏరోడ్రోమ్స్ సేవలను అందించే సంస్థలకు ఏటా రూ.90 లక్షల సాయాన్ని అందిస్తాం. దీంతోపాటు ప్రాంతీయ విమాన సర్వీసులను అందించే విమానయాన సంస్థలకు రాబోయే పదేళ్ల పాటు వయబులిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) లభిస్తుంది. వచ్చే పదేళ్ల కోసం రూ.10,043 కోట్లను కేటాయించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. మోడిఫైడ్ ఉడాన్ స్కీంలో భాగంగా దాదాపు 441 ఎయిర్‌పోర్టుల నిర్వహణ, కార్యకలాపాలకు సాయం చేయడానికి రూ.2,577 కోట్లు అవసరమని మేం అంచనా వేశాం. ఇక దేశంలో 200 ఆధునిక హెలిప్యాడ్‌లను నిర్మిస్తాం. ఒక్కో హెలిప్యాడ్ నిర్మాణానికి రూ.15 కోట్లు ఖర్చవుతాయి. వీటి నిర్మాణ పనుల కోసం రాబోయే 8 ఏళ్లలో రూ.3,661 కోట్లను ఖర్చు చేస్తాం” అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. “చిన్న విమానాల కొరతను తీర్చడానికి పవన్ హన్స్ సంస్థ కోసం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నుంచి 2 ధ్రువ్ హెలికాప్టర్లను కొంటాం. అలయన్స్ ఎయిర్ కోసం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నుంచి 2 డార్నియెర్ విమానాలు కొంటాం. కొండ ప్రాంతాలు, మారుమూల ఏరియాల్లో ఆపరేషన్ల కోసం వీటిని వినియోగిస్తాం” అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

## ‘పాకిస్థాన్‌లాగా భారత్ బ్రోకర్ కంట్రీ కాదు’



అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ చర్చలకు మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధమన్న పాకిస్థాన్‌పై భారత విదేశాంగమంత్రి ఎస్. జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌ను ఒక దళారీ దేశంగా అభివర్ణించారు. అఖిలపక్ష సమావేశం అనతరం మాట్లాడిన ఆయన పాక్ మాదిరి దళారీ దేశంగా భారత్ ప్రవర్తించదని స్పష్టంచేశారు. పాక్ చేస్తున్న ప్రయత్నాల్లో కొత్తేమీ లేదని అభిప్రాయపడ్డారు. 1981 నుంచి పాకిస్థాన్‌ను అమెరికా ఉపయోగించుకుంటుందన్నారు. భారత్ తన సొంత ప్రయోజనాలను కాపాడుకుంటూనే చర్చలు, దౌత్యం ద్వారా సమస్యల పరిష్కారానికి మొగ్గ చూపుతుందని, ఎవరికో మధ్యవర్తిగా పనిచేయడం తమ విధానం కాదని జైశంకర్ పేర్కొన్నారు. అంతకు ముందు, అమెరికా, ఇరాన్ మధ్య అర్థవంతమైన, వాస్తవికమైన చర్చలను నిర్వహించేందుకు తాము సిద్ధమని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. పశ్చిమాసియా యుద్ధాన్ని ఆపే ఈ సంప్రదింపులను నిర్వహించే అవకాశం లభిస్తే, దాన్నొక గౌరవంగా భావిస్తామని ఆయన వెల్లడించారు. అమెరికా, ఇరాన్‌ల వైపు నుంచి ఉమ్మడి అంగీకారం లభిస్తే చర్చలకు మధ్యవర్తిగా వ్యవహరించేందుకు పాక్ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ యుద్ధాన్ని ఆపేందుకు, పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరతల పరిరక్షణకు ప్రస్తుతం జరుగుతున్న అన్ని ప్రయత్నాలను పాకిస్థాన్ స్వాగతిస్తుందని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ట్వీట్ చేశారు.

**మధ్యవర్తులుగా పాక్, తుర్కియే, ఈజిప్ట్**

రహస్యంగా జరుగుతున్న అమెరికా, ఇరాన్ శాంతి చర్చలకు పాకిస్థాన్, తుర్కియే, ఈజిప్ట్ మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నాయి అంటూ ఇటీవలే మీడియాలో కథనాలు వచ్చాయి. ఇప్పుడు పాక్ ప్రధాని చేసిన ప్రకటన, ఆ కథనాలకు బలం చేకూర్చేలా ఉందని అంతర్జాతీయ వ్యవహారాల పరిశీలకులు అంటున్నారు.

శాంతి చర్చలకు వేదికగా పాకిస్థాన్

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలకు వేదికగా పాకిస్థాన్‌ను ఎంపిక చేస్తారంటూ పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలను ప్రచురించాయి. అయితే ఈ ఊహాగానాలను నమ్మొద్దని, అధికారిక ప్రకటనలు వెలువడే వరకు వేచి చూడాలని మీడియాకు పాకిస్థాన్ విదేశాంగ శాఖ సూచించింది. దౌత్యం, చర్చల ద్వారానే పశ్చిమాసియా సైనిక ఘర్షణను ఆపగలుగుతామని పేర్కొంది.

# పాకిస్థాన్‌కు గూఢచర్యం

**ముఠాలో మరో ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు**

**పాకిస్థాన్‌కు రహస్య సమాచారం పంపిన గ్యాంగ్‌పై పోలీసుల ఫోకస్**

**మరో ముగ్గురు అరెస్ట్‌తో మొత్తం 21కి చేరిన నిందితులు**

**ప్రతి సమాచారానికి రూ.5,000 చెల్లింపులు**



పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తున్న ఓ ముఠాను ఇటీవల ఉత్తర్?ప్రదేశ్? పోలీసులు గుర్తించి, అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఆ కేసులో మరో ముగ్గురిని ఘజియాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 21కి చేరిందని అధికారులు తెలిపారు. మార్చి 13న మొదటిసారిగా ఈ రాకెట్‌ను ఛేదించిన ఘజియాబాద్ పోలీసులు, అప్పటి నుంచి ఈ నెట్‌వర్క్‌లోని ఒక్కొక్కరిని అరెస్టు చేస్తున్నారు. త్షజాగా అరెస్టయిన వారిలో బిహార్‌లోని భాగల్‌పూర్‌కు చెందిన సమీర్ అలియాస్ షూటర్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ గూఢచర్యంలో ఇతను ప్రధాన పాత్రధారిగా గుర్తించారు. సమీర్ ప్రస్తుతం దిల్లీలో నివసిస్తున్నాడు. భారత్?లోని కీలక సమాచారాన్ని పాక్ హ్యాండ్లర్లకు సమాచారం అందించడంలో సమీర్ కీలకంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సమీర్?తో పాటు షామ్లీకి చెందిన సమీర్, షాజహాన్‌పూర్‌కు చెందిన శివరాజ్‌లను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసును నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ) కూడా విచారిస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఘజియాబాద్ పోలీసులు ఇప్పటికే ఈ కేసుపై జిల్లా కోర్టులో చార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు.

**పాకిస్థాన్‌కు రహస్య సమాచారం చేరవేత**

ఈ గూఢచారి రాకెట్‌ను పాకిస్థాన్ నుంచి సర్దార్ అలియాస్ జోరావర్ సింగ్ అనే వ్యక్తి నడుపుతున్నట్లు అదనపు పోలీస్ కమిషనర్ రాజ్ కరణ్ నాయర్ తెలిపారు. భారత్‌లో ఉన్న నిందితులు సోషల్ మీడియా వేదికల ద్వారా సర్దార్‌తో నిరంతరం టచ్‌లో ఉండేవారని వెల్లడించారు. ఇక్కడ సేకరించిన ఫోటోలు, వీడియోలు, భద్రతా బలగాల కదలికలను ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా పాకిస్థాన్‌కు పంపినట్లు చెప్పారు. ఈ ముఠాను భారత్‌లో సుహైల్ అలియాస్ రోమియో అనే వ్యక్తి నడిపిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రోమియో ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్ నివాసి. ఇతని కింద పలువురు పనిచేస్తున్నారు. హర్యానాలోని ఫరీదాబాద్‌కు చెందిన నౌషాద్ అలీ దిల్లీలోని పోలీస్ ఇన్స్టాలేషన్లు, రైల్వే స్టేషన్ల వద్ద రెక్కీ నిర్వహించేవాడు. ఈయన ఫరీదాబాద్‌లోనే ఉంటూ కీలక ప్రాంతాల వీడియోలను పాకిస్థాన్‌కు పంపేవాడు. మథురకు చెందిన మీరా ఠాకూర్ సోషల్ మీడియా ద్వారా సుహైల్?కు పరిచయమైంది. 2025లో ఈమె ఆయుధాల అక్రమ రవాణా కేసులో దిల్లీ స్పెషల్ సెల్ చేతికి చిక్కింది. తాను ముంబై పోలీసులకు ఇన్ఫార్మర్‌గా పనిచేస్తున్నానని నమ్మబలుకుతూ ఈ గూఢచారి కార్యకలాపాలు సాగించేది. సుహేల్ మాలిక్, ప్రవీణ్, రాజ్ వాల్మీకి, శివ వాల్మీకి, రితిక్ గంగ్వార్ వంటి వారు ఈ గుఢచర్యంలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ కేసులో అరెస్టు అయిన వారిలో ఆరుగురు మైనర్లు ఉన్నారు. దర్యాప్తు సంస్థలకు అనుమానం రాకుండా ఉండేందుకు ఈ ముఠా ఒక వ్యూహాత్మకంగా మైనర్లను తమ టీమ్?లోకి రిక్రూట్ చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తక్కువ చదువుకున్న, పేదరికంలో ఉన్న హిందూ మైనర్ బాలురను తమ నెట్‌వర్క్‌లోకి చేర్చుకోవాలని పాక్?లోని ఆర్గనైజర్ చెప్పడంతో వారినే రిక్రూట్ చేసుకున్నారు. దిల్లీలోని కాంటోన్మెంట్ రైల్వే స్టేషన్ వంటి అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో సోలార్‌తో పనిచేసే సీసీటీవీ కెమెరాలను రహస్యంగా అమర్చడానికి కూడా ఈ మైనర్లనే ఉపయోగించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

**ఫొటోకు రూ.5000**

ఈ గూఢచారి ముఠాకు నిధులు ఎలా వచ్చేవి అన్నకోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. పాకిస్థాన్ నుంచి పంజాబ్ సరిహద్దుల మీదుగా నిధులు భారత్‌లోకి వచ్చేవని గుర్తించారు. బ్యాంకు అకౌంట్ల ద్వారా లావాదేవీలు జరిగితే పట్టుబడతామనే భయంతో చిన్న చిన్న కిరాణా షాపులు, మనీ ట్రాన్స్‌ఫర్ సెంటర్ల అకౌంట్లను వీరు వాడుకున్నట్లు పోలీసులు తెలిపారు. పాక్?లోని హ్యాండర్లు భారత్?లోని ముఠాకు ఒక్కో సమాచారం లేదా ఫోటోకు 5,000 వరకు ఇచ్చేవారిని పోలీసులు గుర్తించారు. ఒకేసారి పెద్ద మొత్తాన్ని పంపితే అనుమానం వస్తుందని, వ్యూహాత్మంగా చిన్న మొత్తంలో పంపినట్లు భారత్?లోని ముఠాకు పాక్? హ్యాండ్లర్లు పంపినట్లు విచారణలో తేలింది.

# ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపుపై మమత ఫైర్

భారత ఎన్నికల సంఘం(ఈసీ), బీజేపీపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విమర్శలు గుప్పించారు. ఓటర్ల జాబితా నుంచి నిజమైన ఓటర్ల పేర్లను తొలగించడంపై మమతా బెనర్జీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఎన్నికల నిష్పాక్షికత, పారదర్శకతపై అనుమానాలు కలిగిస్తోందని అన్నారు. ‘నిజమైన ఓటర్ల పేర్లు ఎన్నికల జాబితా నుంచి తొలగించారనే తీవ్ర సందేహాలు ఉన్నాయి. ఇది ఎన్నికల ప్రక్రియ నిష్పాక్షిత, పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అదే సమయంలో గుర్తింపు, పౌరసత్వంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఎవరు భారతీయ ఓటరుగా గుర్తింపు పొందుతున్నారు? వారిని ఏ ప్రమాణాల ఆధారంగా గుర్తిస్తున్నారు? ఈ అంశంపై బీజేపీ స్పందించాల్సిన అవసరం ఉంది. అలాగే కేంద్ర ప్రభుత్వం డిటెన్షన్ క్యాంపులు ఏర్పాటు చేయాలని చూస్తోంది. నేను ఎప్పటికీ దాన్ని అనుమతించను. నా తర్వాత వచ్చే వారు కూడా అనుమతించరు’ అని మమతా బెనర్జీ పేర్కొన్నారు.

**అనుబంధ ఓటర్ల జాబితాలపై సందేహాలు**

అంతకుముందు కూడా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్? (ఎస్?ఐఆర్??) ప్రక్రియపై కూడా మమతా బెనర్జీ విమర్శలు చేశారు. ఈసీ, బీజేపీలు కలిసి ప్రజల ఓటు హక్కులను తొలగించే ప్రయత్నం చేస్తున్నాయని ఆమె ఆరోపించారు. ఈసీ అధికారిక పత్రంపై బీజేపీ గుర్తు కనిపిస్తోందని అన్నారు. ఇది కేవలం కేరళకే కాకుండా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీనిని



మానవతప్పిదం అని చెప్పి తప్పించుకోలేరని అన్నారు. అదనంగా, అనుబంధ ఓటర్ల జాబితాలు బ్లాక్, జిల్లా స్థాయిలో అందుబాటులో లేవని మమతా బెనర్జీ ఆరోపించారు. ఎస్?ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన మరణాల సంఖ్య 200 దాటిందని పేర్కొన్నారు. ఇప్పుడు నిజం బయటపడిందని, జాబితాలు రాత్రివేళ ప్రచురించడం ఎందుకు? అని ప్రశ్నించారు. ఇంకా బ్లాక్, జిల్లా స్థాయిలో జాబితాలు ఉంచలేదని తెలిపారు. ప్రజలకు తమ ఓటు స్థితి తెలియడం లేదని అన్నారు. తాజాగా ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు.

**సుప్రీంకోర్టు జోక్యంతో జాబితాలో పేర్లు- కానీ పారదర్శకత లోపం**

సుప్రీంకోర్టు జోక్యం తర్వాత కొంతమంది పేర్లు ఓటర్ల జాబితాలో చేర్చినప్పటికీ, మొత్తం ప్రక్రియ పారదర్శకంగా లేదని మమతా బెనర్జీ విమర్శించారు. తాము సుప్రీం కోర్టులో వేసిన కేసు వల్లే కొన్ని పేర్లు జాబితాలో చేర్చినట్లు చెప్పారు. అయితే పూర్తి జాబితాను స్పష్టంగా ప్రకటించడంపై ఈసీ ఎందుకు వెనకడుగు వేస్తోందని అని ప్రశ్నించారు. జాబితాను ప్రచురించడానికి ఈసీకి 6-7 రోజులు ఎందుకు పట్టింది? ఆ సమయంలో ఒక ప్రత్యేక పార్టీకి చెందిన ఓటర్లను చేర్చారా? పూర్తి జాబితా వెలువడితేనే నిజాలు బయటపడతాయని అన్నారు.

**ఎన్నికల ముందు ఐక్యతకు పిలుపు**

త్వరలో బంగాల్? అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో, ఒక పార్టీ (బీజేపీ) ఆధిపత్యంకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు ఐక్యంగా నిలవాలని మమతా బెనర్జీ పిలుపునిచ్చారు. కేంద్ర సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపిస్తూ, ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, న్యాయంగా కొనసాగేందుకు ఈ ఐక్యత అవసరమని ఆమె స్పష్టం చేశారు. బంగాల్ అసెంబ్లీలో 294 స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఇక ఇటీవల ఎస్?ఐఆర్? ప్రక్రియ తర్వాత బంగాల్?లో తొలి సప్లిమెంటరీ ఓటర్ల జాబితాను ఈసీ విడుదల చేసింది. ఇందులో పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల జాబితాలను పొందుపరిచారు. ఈ జాబితాను ఈసీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

## 1500 ఏళ్ల నాటి ఐరన్ పరిశ్రమ అవశేషాలు లభ్యం

# అప్పట్లోనే అఫ్గానిస్థాన్‌కు ఎగుమతులు!

1500 ఏళ్ల నాటి పురాతన ఇనుప పరిశ్రమ అవశేషాలను కనిపెట్టారు పరిశోధకులు. ఒడిశా సంబల్?పుర్? జిల్లాలోని రౌధాఖోల్, బేత్?గఢ్?, లౌపాంక్? గ్రామాల పరిధిలో వీటిని గుర్తించారు. ఈ ప్రాంతంలో జరిపిన సర్వేలో పురాతన ఇనుప పరిశ్రమకు చెందిన సుమారు 20 అవశేషాలను కనుగొన్నారు. సంబల్?పుర్?లోని గంగాధర్ మెహర్ విశ్వవిద్యాలయ చరిత్ర విభాగం నిర్వహించిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. చరిత్ర విభాగాధిపతి, పురావస్తు శాస్త్రవేత్త డాక్టర్ అతుల్ కుమార్ ప్రధాన్ ఆధ్వర్యంలో ఈ పరిశోధనలు చేపట్టారు. ప్రస్తుతం సంబల్?పుర్? జిల్లాలోని రౌధాఖోల్‌లోని భీమ్మండల్‌లో భారత పురావస్తు శాఖ (ఏఎస్?ఐ) ఆధ్వర్యంలో తవ్వకాలు జరుగుతున్నాయి.

“రౌధాఖోల్‌లోని లౌపంక్, బెత్‌గఢ్ ప్రాంతాల్లో ఒక పురాతన ఇనుప పరిశ్రమ కర్మాగారం అవశేషాలను కనిపెట్టాము. దీనిని ఆధారంగా ఈ ప్రాంత ప్రజలు ఇనుము తయారీలో నైపుణ్యం కలిగి ఉన్నట్లు అర్థమవుతోంది. ఒకప్పుడు ఈ ప్రాంతం ఇనుప ఖనిజంతో సమృద్ధిగా ఉండేది. ఇక్కడి ప్రజలు ఇనుము తయారీలో నిపుణులు. వారు సంప్రదాయ పద్ధతిలో ఇనుప ఖనిజాన్ని వేడి చేసి కరిగించి ఇనుమును ఉత్పత్తి చేసేవారు. ఇక్కడ పరిశోధన చేయగా ఇనుముతో పాటు ఇనుము తయారీ సమయంలో లభించే వ్యర్థ పదార్థాలు లభించాయి.”

**దేశంతో పాటు అఫ్గానిస్థాన్? లాంటి విదేశాలకు ఎగుమతి**



రౌధాఖోల్ రాజుల కాలం నాటి పత్రాల నుంచి తాము చాలా విషయాలు తెలుసుకున్నామని పరిశోధకులు డాక్టర్ అతుల్ కుమార్ ప్రధాన్ చెప్పారు. ఈ ప్రాంతంలోని ఇనుము అత్యుత్తమ నాణ్యతతో ఉండేదని, దీనికి చాలా గిరాకీ ఉండేదని వివరించారు. ఈ ప్రాంతంలో ఉత్పత్తి అయిన ఇనుమును దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ఆఫ్గానిస్థాన్?తో సహా మరికొన్ని దేశాలకు ఎగుమతి అయినట్లు రికార్డుల్లో ఉందన్నారు.


కార్బన్ డేటింగ్ చేస్తే 2000 ఏళ్ల నాటిదనే తేలే అవకాశం

“ఇప్పటికే మేము చేపట్టిన ప్రాథమిక అధ్యయనంలో ఇది 1000 సంవత్సరాల నాటిదని తేలింది. కానీ దీనిని తవ్వి కార్బన్ డేటింగ్ చేస్తే సుమారు 2000 సంవత్సరాల నాటిదని రుజువవుతుంది. ఈ ప్రాంత ప్రజలు ఇనుప ఖనిజాన్ని రాయితో కొట్టి, దాని లోహపు శబ్దం ద్వారా దాని నాణ్యతను గుర్తించేవారు. ఇనుముతో వివిధ పనిముట్లు, చేతి ఆయుధాలు తయారు చేసేవారు.” అని పురావస్తు శాస్త్రవేత్త డాక్టర్ అతుల్ కుమార్ ప్రధాన్ అన్నారు. రౌధాఖోల్ పురాతన కోటలో తవ్వకాలకు భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) ఇప్పటికే అనుమతి ఇచ్చిందని డాక్టర్ అతుల్ కుమార్ ప్రధాన్ చెప్పారు. అయితే మరిన్ని తవ్వకాల కోసం ఏఎస్ఐకి దరఖాస్తు చేసుకుంటామని తెలిపారు. ఇప్పటికే రౌధాఖోల్‌లోని భీమ్మండల్‌లో పురావస్తు శాఖ పరిశోధనలు జరుగుతుండగా, బెత్‌గఢ్, లౌపంక్ పంచాయతీ పరిధిలో ఈ పురాతన ఇనుము పరిశ్రమ అవశేషాలను కనుగొన్నారు. “ఈ ప్రాంత ప్రజలు పెద్ద కొలిమిల్లో హెమటైట్ రాళ్లను వేడి చేసి వాటిని కరిగించి నాణ్యమైన ఇనుము, ఇనుప ఖనిజాన్ని వేరు చేయడంలో నిపుణులు. దీనిపై పరిశోధన చేయడం ద్వారా ఈ ఇనుప కళ ఎంత పురాతనమైనదో కచ్చితమైన సమాచారాన్ని పొందేందుకు ప్రయత్నిస్తాం. ఇక్కడ ట్రక్కుల పరిమాణం లాంటి పెద్ద కొలిమిలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా, ఈ ప్రాంతంలోని ఐరన్ పంచాయత్ వంటి అనేక గ్రామాల పేర్లు ఇనుముతో ముడిపడి ఉన్నాయి” అని అతుల్ కుమార్ ప్రధాన్ తెలిపారు.



# మల్టీస్టారర్ సినిమాలో కీర్తి సురేష్

నేషనల్ అవార్డు విన్నర్, 'మహానటి' కీర్తి సురేష్ ప్రస్తుతం తన కెరీర్‌లో గోల్డెన్ పీరియడ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. టాలీవుడ్‌లో వరుస హిట్లు కొడుతూనే, బాలీవుడ్‌లో కూడా 'రఫ్తార్' వంటి క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తాజాగా ఈ అమ్మడు ఖాతాలో మరో భారీ తెలుగు సినిమా వచ్చి చేరినట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఇటీవల 'శంకర్ వరప్రసాద్' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు అనిల్ రావిపూడి, ఇప్పుడు ఒక భారీ మల్టీస్టారర్ కథను సిద్ధం చేశారు. ఇక ఇందులో విక్టరీ వెంకటేష్ నందమూరి కళ్యాణ్ రామ్ వంటి ఇద్దరు స్టార్ హీరోలు కలిసి నటిస్తుండగా.. కీర్తి సురేష్ హీరోయిన్‌గా అవకాశం దక్కించుకున్నట్లు సమాచారం. అనిల్ రావిపూడి సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు చాలా ఎనర్జిటిక్‌గా ఉంటాయి, కాబట్టి కీర్తి ఈ సినిమాలో కొత్త మేనరిజమ్స్‌తో అలరించడం ఖాయమని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు షైన్ స్క్రీన్స్ సురేష్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇక ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. పండగ సీజన్‌లో వెంకటేష్ ఫ్యామిలీ ఆడియన్స్‌ను, కళ్యాణ్ రామ్ మాస్ ప్రేక్షకులను ఆకట్టుకుంటే బాక్సాఫీస్ దగ్గర రికార్డులు తిరగరాయడం ఖాయం అని చెప్పొచ్చు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్,కీర్తి సురేష్ పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడి కానున్నాయట.



# డైరెక్టర్ నాతో అసభ్యంగా ప్రవర్తించాడు

కుంభమేళా కారణంగా ఓవర్ నైట్ స్టార్ అయిన మోనాలిసా మరోసారి వార్తలు నిలిచారు. దర్శకుడు సనోజ్ మిశ్రాపై సంచలన ఆరోపణలు చేశారు. సినిమా సెట్ లో తనతో అసభ్యంగా ప్రవర్తించారని, ఒంటరి దాన్ని చేసి ఆడుకున్నారని షాకింగ్ నిజాలను బయటపెట్టారు మోనాలిసా. ఈ ఘటన జరిగినప్పుడు తాను మైనర్ అని వ్యాఖ్యానించారు. కుటుంబ సభ్యులకు చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే దర్శకుడు సనోజ్ మిశ్రాపై ఫిర్యాదు చేయనున్నట్లు ప్రకటన చేశారు. ఇటీవల ఫర్హాన్ ఖాన్ ను వివాహం చేసుకున్న మోనాలిసా, తన కుటుంబంపై కూడా ఆరోపణలు చేశారు. తన ఫ్యామిలీ నుంచి ప్రాణహాని ఉందని గతంలో పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. ఇది ఇలా ఉండగా, తన చిరకాల మిత్రుడు ఫర్హాన్ ఖాన్ ను ఇటీవలే మోనాలిసా పెళ్లి చేసుకున్నారు. కేరళలోని తిరువనంతపురంలో వీళ్ళ వివాహం గ్రాండ్ గా జరిగింది. సరిగ్గా సంవత్సరం కిందట మహారాష్ట్రకు చెందిన నటుడు ఫర్హాన్ ఖాన్ , మోనాలిసాకు ఫేస్బుక్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత ఈ ఇద్దరు ప్రేమించుకుని, లేటెస్ట్ గా పెళ్లి చేసుకున్నారు. అయితే వీరి వివాహాన్ని మోనాలిసా ఫ్యామిలీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.



## ఆ అవమానం భరించలేకపోయా

బాలీవుడ్ సినిమాల్లో తన గ్లామర్‌తో మెప్పించిన నటి సమీరా రెడ్డి. ప్రస్తుతం ఆమె సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ, సోషల్ మీడియా ద్వారా నిత్యం వార్తల్లో నిలుస్తూనే ఉంటారు.తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న సమీరా, తన చిన్ననాటి చేదు అనుభవాలను పంచుకున్నారు. "నా చిన్నతనంలో నాకు తీవ్రమైన నత్తి ఉండేది. నేను ఏదైనా మాట్లాడటానికి ప్రయత్నిస్తే అక్షరాలు సరిగ్గా వచ్చేవి కావు. దానివల్ల నాతో పాటు చదువుకునే పిల్లలు, చుట్టుపక్కల వారు నన్ను విపరీతంగా వెక్కిరించేవారు. నన్ను ఆటపట్టిస్తూ వేధించేవారు. ఆ వయసులో ఆ అవమానాలు భరించడం నాకు చాలా కష్టంగా ఉండేది. నా ఆత్మవిశ్వాసం పూర్తిగా దెబ్బతిన్న సమయం అది ఈ సమస్య నుండి బయటపడటానికి, నాపై నాకు నమ్మకం కలగడానికి నేను సంవత్సరాల తరబడి థెరపీ చేయించుకోవాల్సి వచ్చింది. ఎన్నో వ్యాయామాలు, కఠినమైన ప్రాక్టీస్ తర్వాతే నేను ఈ రోజు ఇలా ధైర్యంగా మాట్లాడగలుగుతున్నాను. కానీ, దురదృష్టవశాత్తూ ఇప్పటికీ నేను ఎప్పుడైనా మాట తడబడి నత్తిగా మాట్లాడితే.. ఎవరైనా దానిపై సెటైర్లు వేసినా లేదా నవ్వుకున్నా నాకు చాలా బాధగా ఉంటుంది. ఆ పాత చేదు జ్ఞాపకాలు మళ్ళీ గుర్తొస్తాయి" అని ఎమోషనల్ అయింది. కేవలం నత్తి సమస్యే కాకుండా, సినిమా ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో తన రంగు గురించి, బాడీ షేప్ గురించి కూడా ఎదురైన విమర్శలను ఆమె ధైర్యంగా ఎదుర్కొన్నారు. లోపాలు ఎవరికైనా ఉంటాయని, వాటిని అధిగమించి ముందుకు సాగడమే నిజమైన విజయమని సమీరా తన మాటల ద్వారా నిరూపించారు. ఒక స్టార్ హీరోయిన్ తన బలహీనతను ఇంత బహిరంగంగా ఒప్పుకోవడం పట్ల నెటిజన్లు ఆమెను అభినందిస్తున్నారు.

# 'అదుర్స్' సినిమా సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చిన వి.వి వినాయక్



టాలీవుడ్ హిస్టరీలో అత్యంత ప్రజాదరణ పొందిన సినిమాల్లో 'అదుర్స్' ఒకటి. యంగ్ టైగర్ ఎన్టీఆర్, మాస్ డైరెక్టర్ వి.వి. వినాయక్ కాంబినేషన్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. ముఖ్యంగా ఇందులో ఎన్టీఆర్ చేసిన డబుల్ యాక్షన్.. ఒకవైపు మాస్ హీరోగా 'నరసింహా', మరోవైపు అమాయకపు బ్రాహ్మణుడిగా 'చారి' పాత్రలో చేసిన రచ్చ ఇప్పటికీ ప్రేక్షకులకు కళ్లముందే ఉంటుంది. అయితే, గత కొన్నేళ్లుగా ఈ సినిమాకు సీక్వెల్ వస్తుందని సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఈ విషయంపై దర్శకుడు వి.వి.వినాయక్ పూర్తి క్లారిటీ ఇచ్చి ఫ్యాన్స్‌ను నిరాశపరిచారు. ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న వి.వి. వినాయక్, 'అదుర్స్ 2' గురించి అడిగిన ప్రశ్నకు చాలా నిజాయితీగా సమాధానం ఇచ్చారు. "మనం నిజం మాట్లాడుకుంటే.. ఆ సినిమా కథ అక్కడితోనే అయిపోయింది. సీక్వెల్ తీయడానికి ఇప్పుడు అక్కడ ఏమీ మిగలలేదు. ఒకవేళ సీక్వెల్‌ను బలవంతంగా తీసినా, మళ్లీ అంత గొప్పగా చేయగలమనే నమ్మకం నాకు లేదు. మొదటి భాగం అందించిన ఆ అనుభూతిని దెబ్బతీయడం నాకు ఇష్టం లేదు. అందుకే ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయడమే అందరికీ మంచిది" అని ఆయన స్పష్టం చేశారు. అదుర్స్ సినిమాలో ఎన్టీఆర్, బ్రహ్మానందం మధ్య పండిన కామెడీ ఒక అద్భుతమని, దాన్ని మళ్లీ రీక్రియేట్ చేయడం అంత సులభం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.



# చరణ్‌కు గాయం.. 'పెద్ది' సంబరాలకు ఆటంకం?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌కు ఇటీవల ప్రమాదవశాత్తూ గాయపడ్డారని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దాంతో చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా నుంచి రాబోయే అప్‌డేట్ ఆలస్యమవుతుందేమోనని అభిమానుల్లో సందేహాలు మొదలయ్యాయి. అయితే యూనిట్ తాజాగా ఇచ్చిన స్పష్టతతో ఆ అనుమానాలన్నీ తొలగిపోయాయి. చరణ్ ఎడమ కంటికి చిన్నపాటి గాయం మాత్రమే జరిగింది. దానికి వెంటనే ట్రీట్‌మెంట్ జరిగిందని 'పెద్ది' టీమ్ తెలిపింది. రేపట్నుంచే ఆయన తిరిగి సెట్స్‌లో పాల్గొనబోతున్నారని కూడా ప్రకటించింది. ఇక అభిమానులకు గుడ్ న్యూస్ ఏమిటంటే.. చరణ్ పుట్టినరోజు కానుకగా 'పెద్ది' నుంచి ప్రత్యేక గ్లింప్స్ రాబోతోంది. మార్చి 27 ఉదయం 11:07 గంటలకు దర్శకుడు బుచ్చిబాబు ఇప్పటికే రెడీ చేసిన టీజర్ విడుదల కానుంది. ఇప్పటికే చరణ్ చేసిన బ్యాట్ విన్యాసం సోషల్ మీడియాలో సూపర్ హిట్ అయింది. అదే తరహాలో ఈ బర్త్‌డే టీజర్ కూడా భారీ విజయాన్ని సాధిస్తుందనే అంచనాలు ఉన్నాయి. అంటే రామ్ చరణ్ గాయంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదు. పెద్ది సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్, సంబరాలు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగనున్నాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ పెద్ది టీమ్ ఓ పోస్టర్‌ను కూడా విడుదల చేసింది.ఖ

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,